జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 18 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 132 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాఢ మాసము , దక్షణాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 06:00 AM , సూర్యాస్తమయం : 06:50 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్

**50 కోట్లు లాభం పొందినట్లు ఆరోపణ**

న్యూఢిల్లీ,జూలై17(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ నేత, ఎంపీ ప్రియాంకా వద్రా భర్త రాబర్ట్ వద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు

మిగతా1 2లో..

## స్వచ్ఛ షహర్‌గా హైదరాబాద్ ఎంపిక

**కేంద్రమంత్రి నుంచి అవార్డు స్వీకరణ**

న్యూఢిల్లీ,జూలై17(ప్రజాజ్యోతి): తెలంగాణలోనే స్వచ్ఛ షహర్ గా హైదరాబాద్ ఎంపికయ్యింది. ఈ నేపథ్యంలో గురువారం న్యూఢిల్లీ లోనీ

మిగతా 2లో..

# కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషమే

### ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా?

### కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా?

### పక్క రాష్ట్ర సీఎంతో చర్చలు జరపకుంటే ఎలా?



- తుమ్మడిహట్టికోసం మహా సీఎంతో మాట్లాడుతా
- కిషన్ రెడ్డి లేఖలుకాదు.. ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సీబీఐ పేరుతో బీజేపీ రాజకీయం చేస్తుంది
- తన సవాల్ కేసీఆర్‌కే తప్ప కేటీఆర్‌కు కాదు
- విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్టానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్య నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు.**



న్యూఢిల్లీ,జూలై17(ప్రజాజ్యోతి): బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి

మిగతా 2 లో..

## మైక్రో ప్రాజెక్టులను ఆమోదించండి

- సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతివ్వండి
- ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటు
- రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు
- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరిన సీఎం రేవంత్

న్యూఢిల్లీ,జూలై17(ప్రజాజ్యోతి): తెలంగాణలో సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ఐటీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. రాష్ట్రంలో అధునాతన సౌకర్యాలు, పరిశోధన కేంద్రాలు ఉన్నందున మైక్రో ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబులతో కలసి ఆయన కేంద్రమంత్రిని కలిసారు. రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ ఇప్పటికే పరిశోధనా సౌకర్యాలతో, సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులతో ముందంజలో ఉన్నదని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఉద్యోగాలు, పెట్టుబడులు పెరగడంతోపాటు-, దేశీయ టెక్నాలజీ రంగానికి తెలంగాణ కీలక కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రూ.8 వేల కోట్ల విలువైన రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో

మిగతా 2 లో..

## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

- సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు
- సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ



హైదరాబాద్,జూలై17(ప్రజాజ్యోతి): పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు-చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ

మిగతా 2 లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బండికి నోటీసులు

**ట్యాపింగ్‌పై వివరాలు ఇస్తా: బండి**

**హైదరాబాద్,జూలై17(ప్రజాజ్యోతి):** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈనెల24న విచారణకు రావాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సిట్ నోటీసులు జారీ చేసింది. కేంద్ర మంత్రితోపాటు పీఆర్వో, పీఏలకూ సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్ లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ లో స్టేట్ మెంట్ ఇచ్చేందుకు బండి సంజయ్ అంగీకరించారు.

మిగతా 2 లో..

## బీఆర్ఎస్ హయాంలో వేల ఫోన్ల ట్యాపింగ్

**నాతో పాటు నా అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్**

**సిట్ ముందు స్టేట్‌మెంట్ ఇచ్చిన తీన్మార్ మల్లన్న**

**హైదరాబాద్,జూలై17(ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ పాలనలో వేల ఫోన్లు ట్యాప్ చేసి ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ ఖూనీ చేసిందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విమర్శించారు. గురువారం ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు ఆయన

మిగతా 2 లో..

## అసత్య ఆరోపణలకు మూల్యం తప్పదు

- క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా
- సీఎం రేవంత్‌కు కేటీఆర్ ఘాటు హెచ్చరిక



హైదరాబాద్,జూలై17(ప్రజాజ్యోతి): తనపై అసత్య ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డిపై కేసు వేస్తానని కెటిఆర్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేశారని కేటీఆర్ అన్నారు. దిల్లీలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. సీఎం క్షమాపణ చెప్పకపోతే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదైందా దానితో నాకు సంబంధమున్నట్లు-ఆధారాలున్నాయా దమ్ముంటే బయటపెట్టాలని సీఎంను సవాల్ చేస్తున్నానని అన్నారు. నేరుగా నా ముందు నిలబడే ధైర్యం లేక చిట్‌చాట్లు చేస్తున్నారు. ఇలా వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సీఎంకు కొత్తకాదు. రేవంత్‌రెడ్డి.. మిమ్మల్ని కోర్టుకు లాగుతా. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు. కేటీఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు.

## హెచ్‌సీఏ అక్రమాలపై ఈడీ ఫోకస్

**ఐదుగురిపై కేసులు నమోదు**

హైదరాబాద్,జూలై17(ప్రజాజ్యోతి): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో జరిగిన ఆర్థిక అక్రమాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ఐదుగురిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. ఈ కేసులో హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, కోశాధికారి శ్రీనివాసరావు, సీఈఓ సునీల్ కాంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, అధ్యక్షురాలు కవిత యాదవ్‌లపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ సెక్షన్ల కింద నమోదైంది. గతంలో హెచ్‌సిఎకు సంబంధించి నమోదైన రెండు కేసులను కలిపి ఈడీ కొత్త కేసును రిజిస్టర్ చేసింది. బీసీసీఐ నుంచి వచ్చిన నిధులలో భారీగా మనీలాండరింగ్ జరిగినట్లు- ఈడీ అనుమానిస్తోంది. ఈ నిధుల దుర్వినియోగం, అక్రమ లావాదేవీలపై లోతైన దర్యాప్తు చేపట్టేందుకు ఈడీ సిద్ధమైంది. ఈ కేసులో నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు ఈడీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం ఈ ఐదుగురు నిందితులు తెలంగాణ సీఐడీ కస్టడీలో ఉన్నారు.




## ఇంజినీరింగ్ కాలేజిల్లో మేనేజ్‌మెంట్ కోటా

**19నుంచి అడ్మిషన్లకు షెడ్యూల్ విడుదల**

హైదరాబాద్,జూలై17(ప్రజాజ్యోతి): తెలంగాణ ఇంజినీరింగ్ కాలేజిల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్ల అడ్మిషన్లకు షెడ్యూల్ విడుదలైంది. ప్రైవేట్ కాలేజీల్లో 2025-26గానూ ఉన్నత విద్యామండలి ఈ షెడ్యూల్ విడుదల చేయగా.. జూలై 19నుంచి ఈ అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. అగస్టు 10 వరకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ చేసుకునే అవకాశం కల్పించారు

మిగతా 2 లో..

# సంపాదకీయం

## హద్దుమీరుతున్న నేతల రాజకీయ భాష!

రాజకీయ నాయకుల విమర్శల్లో భాష హద్దు దాటుతోంది. హుందాగా ఉండాల్సిన వారు బజారు భాష మాట్లాడుతున్నారు. విమర్శల కోసం ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ముఖ్యంగా పదేళ్ల అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ నేతలు, ఐదేళ్ల అధికారం వెలగబెట్టిన వైకాపా నేతలు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు. పత్రికలు, ఛానళ్లు కూడా వీటిని యదాతథంగా ప్రసారం చేస్తున్నాయి. నాయకుల విమర్శలు చేసే సమయంలో మాట్లాడే భాషపై ఆంక్షలు విధించాలి. లేకుంటే రానురాను అది పరిధి దాటి పోగలదు. మంత్రులుగా చేసిన వారు, ముఖ్యమంత్రులుగా చేసిన వారు సైతం భాషను పరిధి దాటి వినియోగిస్తు న్నారు. సన్నాసి, లుచ్చా లఫంగా, ఏం పీకుతావ్, రఫారఫా,సిగ్గులేదు... ఇలా అనేక రకాల పదాలు వాడుతున్నారు. కావాలనే అన్ని పదాలను ఇక్కడ ప్రస్తావించడం లేదు. తెలంగాణలో దాదాపు పదేళ్లు పాలన చేసిన కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో భాషను సాధనంగా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరవాత మార్పు కనిపించింది. మధ్యలో కొంతకాలం మళ్లీ ఎదురుదాడి చేసే సమయంలో దుర్భాషను వాడారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులతో పాటు ఇతర నేతలు కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతలే కొంత సంయమనం పాటిస్తున్నారు. ఎపిలో జనగ్ ఆయన అనుచరులు కూడా ఇలాగే తెగించారు. ఇలాంటి భాష మాట్లాడితే ప్రజలు మెచ్చి అధికారం కట్టబెడతారని వారు భావిస్తున్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా అధికారం అనుభవించారు. వారి చుట్టాలు, పక్కాలు, కులమైతే చాలన్నట్లుగా పదవులను చేపట్టారు. సంతోష్‌తో పాటు సమీప బంధువులు కూడా మంత్రి పదవుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనేక ఉన్నతస్థాయి నామినేటెడ్ పదవులు పొందారు. ఉద్యమం చేసి ప్రాణత్యాగాలు చేసిన 1400 మంది కుటుంబాలను, ఇతరులను ఉద్యమ నాయకుడు కెసిఆర్ గడ్డిపరకల్లా తీసి అవతల పడేశారు. ప్రొపెసర్ కోదండరామ్ లాంటి వారిని కూడా మర్చిపోయారు. జర్నలిస్టులను గంజిలో ఈగల్లాగా విసిరి పడేశారు. ఇప్పుడు అధికారం పోయేసరికి వారికి పిచ్చెక్కినట్లుగా ఉంది. అందుకే ఏడాదిన్నరకే నిత్యం రంకెలు వేస్తున్నారు. కాంగ్రెస్ మొత్తం ఏదో తప్పిదం చేసిందన్న భావనలో ఉచ్చనీచాలు మరచి విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా కెటిఆర్ వాడుతున్న భాష జుగప్సాకరంగా ఉంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించా క అధికారం చేబూనిన కల్వకుంట్ల కుటుంబం అసలు ప్రజలను మనుషులగా చూడలేదు. తెలంగాణను తమ సొంత జాగీరుగా భావించారు. ఆడిందే ఆటగా పాలన సాగించారు. అధికారంలో ఉండి లక్షలాది మంది ఉద్యమకారుల త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తమ సామాజిక వర్గపు వారి సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. పోలీసులు,ఇతర అవినీతి అధికారుల అండదండలతో ప్రజాధనాన్ని, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న వేలాది ఎకరాల భూములను కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, కుటుంబానికి వత్తాసు పలికిన నాయకులకు పంచిపెట్టడం జరిగింది. కాళేశ్వరం మొదలు అనేక విషయాల్లో జరిగిన అవినీతి చూస్తుంటే ఎంతగా తెగించారా అని అర్థం అవుతోంది. ఎసిబి దాడులు, ఇడి విచారణలు, కొనసాగుతున్న దర్యాప్తులతో కళ్లు చెదిరిపోతున్నాయి. వందలకోట్లు అధికారులే వెనకేసుకుంటే ఇక అసలు నాయకులు ఎంత వెనకేసుకున్నారో ఊహించుకోవచ్చు. అంతెందుకు ఫార్ములా కేసులో డబ్బులు నేరుగా దాటించిన కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు. లొట్టపీసు కేసు అని అంటున్నారు. అంటే ఎంతగా డబ్బు మదం ఉంటే ఇలా మాట్లాడగలరో అర్థం చేసుకోవాలి. ఇలా లొట్టపీసు కేసు..ఏం పీక్కుంటారో పీక్కోండి అని అనడం ఎంతవరకు సబబో చెప్పాలి. ఎపిలో జగన్ కూడా ఇలాగే నా వెంట్రుక కూడా పీకలేరు అని అనడం చూశాం. ఇలా మంత్రులుగా, సిఎంగా చేసిన వ్యక్తులు మాట్లాడాల్సిన భాషేనా అని ప్రజలు నిలదీసే రోజులు తప్పకుండా వస్తాయి. రావాలి కూడా. అనేక ప్రభుత్వ శాఖలలో కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికితీస్తున్న అనేక దర్యాప్తుల విషయాలను సోషల్ మీడియా ప్రజలకు తెలియజేయడం తప్పు ఎలా అవుతుంది.? తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై మీడియా సంస్థలపై ప్రతిపక్షాలపై నిఘా, నియంత్రణ, అణచివేత కొనసాగిన విషయం కేటీఆర్ మర్చి పోయి ఉంటాడు. అందుకే అసహనంతో విమర్శలు చేసే క్రమంలో ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. అధికారం ఉన్నప్పుడు తెలంగాణ నీళ్లు పంపిణీ చేసి రాయలసీమను రతనాల సీమను చేస్తామని ప్రకటించారు. ఇప్పుడేమో సిఎం రేవంత్ రెడ్డి బాబుకు నీళ్లు దానం చేశారని విమర్శలు చేస్తున్నారు. మేడిగడ్డమీద చర్చ పెడతామంటారు. సవాళ్లు విసరుతారు. నిజానికి ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఉన్నవి సవాళ్లు విసరడానికా లేక పాలన సాగించడానికా అన్నది ప్రజలు చర్చించాలి. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కాళేశ్వరం ప్రారంభోత్సవానికి పిలవడం చూశాం. ఆయన ప్రమాణస్వీకారానికి అమరావతి వెళ్లి సంబురాలు చేసుకోవడం చూశాం. మంత్రి రోజా ఆహ్వానాన్ని అందుకొని నగరి సందర్శించి ఆతిథ్యం పుచ్చుకోవడం కూడా చూశాం. ఇవన్నీ మరచిపోయిన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు ఇష్టానుసరాంగా వ్యంగ్యాలు పలుకుతున్నారు. కేవలం ఒక కుటుంబం అధికారానికి, అక్రమాస్తుల కోసం, అహంకారానికి మాత్రమే తెలంగాణ సాధించామా అన్న బాధ కలుగుతోంది. ఇకనైనా తెలంగాణ ప్రజల భాషను, నిజాయితీ, సంస్కృతి, మంచితనం పాటిస్తే మంచిది. జగన్ కూడా తనతండ్రి వైఎస్ లాగా హుందాగా ఉ ండడం నేర్చుకోవాలి. భాషను తిట్టడానికి ఉపయోగించరాదు. ఇరుపార్టీల నేతలు హుందాగా ప్రతిపక్ష బాధ్యతలు నెరవేర్చాలి. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపాలి. ప్రజలకు మేలుచేసేలా చర్యలు ఉండాలి. ప్రతిపక్ష పాత్రను క్రమశిక్షణతో,బాధ్యతగా నిర్వహించినప్పుడే ప్రజలు ఆదరిస్తారని గుర్తించి మసలుకుంటే మంచిది.

# పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

మొదటిపేజీ తరువాయి..

మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷-లాంట్లు-, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్శించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు-గా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# మైక్రో ప్రాజెక్టులను ఆమోదించండి

మొదటిపేజీ తరువాయి..

పాటు- హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి వివరించారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు- పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. దీంతోపాటు- కాజీపేటలో రైల్వే డివిజన్ ఏర్పాటు- చేసి, ప్రయాణికులకు వేగవంతమైన సేవలు అందించాలన్నారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అనుసంధానాన్ని పెంచి, హైదరాబాద్‌లో రద్దీ తగ్గిస్తుందని సీఎం తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడరేవుకు రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. ఈ మార్గం ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, ఆహార ఉత్పత్తుల ఎగుమతులకు ఉపయోగపడుతుందని వివరించారు. ఇందులో భాగంగా వికారాబాద్ - కృష్ణా (122 కి.మీ. అంచనా వ్యయం రూ.2,677 కోట్లు-), కల్వకుర్తి - మాచర్ల (100 కి.మీ. అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు-), డోర్నకల్ - గద్వాల (296 కి.మీ. అంచనా వ్యయం రూ.6,512 కోట్లు-), డోర్నకల్ - మిర్యాలగూడ (97 కి.మీ. అంచనా వ్యయం రూ.2,184 కోట్లు-) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ మార్గాలు రాష్ట్రంలో అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయ ఎగుమతులకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు- ఐటీ- మంత్రి శ్రీధర్ బాబు, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామ సహాయం రఘురామరెడ్డి, సురేశ్ షెట్కార్ కూడా హాజరయ్యారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్, ఆర్ అండ్ బీ కార్యదర్శి వికాస్ రాజ్, డాక్టర్ గౌరవ్ ఉప్పల్ కూడా ఈ భేటీలో ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ పార్క్, రైల్వే ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చే విషయంలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి, ఉపాధి అవకాశాలకు దోహదపడతాయని సీఎం అభిప్రాయపడ్డారు.

# కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషమే



మొదటిపేజీ తరువాయి..

సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉ ంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉ ంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబిఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఢిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉ ంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.



# ఇంజినీరింగ్ కాలేజిల్లో మేనేజ్‌మెంట్ కోటా

మొదటిపేజీ తరువాయి..

. ఎప్‌సెట్, సీసీబీ, జోసా షెడ్యూల్‌కు అనుగుణంగా దీనిని రూపొందించారు. అప్లికేషన్లతో పాటు ఇతర వివరాల కోసం అధికార వెబ్‌సైట్ ను సంప్రదించాలని ఉన్నత విద్యామండలి సూచించింది. దరఖాస్తు ఆన్‌లైన్ ద్వారా లేదా నేరుగా కళాశాలలో సమర్పించవచ్చు. అభ్యర్థులు కళాశాల మేనేజ్‌మెంట్ పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ లేదా పేమెంట్ గేట్‌వే ద్వారా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలి. ఒక అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ కళాశాలలకు దరఖాస్తు చేయాలనుకుంటే, ప్రతి కళాశాలకు ప్రత్యేకంగా దరఖాస్తు, రుసుము చెల్లించాలి. అర్హత పరీక్షలో 50శాతం మార్కులు లేదా 10 పాయింట్ల స్కేల్‌పై 5 ఈఏఆ సాధించిన కఒ లేదా కఒ స్పాన్సర్డ్ అభ్యర్థులను భర్తీ చేయవచ్చు. వీరికి సీట్లలో 15శాతం వరకు అవకాశం కల్పించారు. ఎన్ఆర్ఐ కోటాలో ఖాళీగా ఉన్న సీట్లను నిట్ మెయిన్స్ ఆల్ ఇండియా ర్యాంక్ పొందిన అభ్యర్థులతో భర్తీ చేయాలి. వీరు అర్హత పరీక్షలో 45శాతం కంటే ఎక్కువ మార్కులు పొంది ఉండాలి. పైన పేర్కొన్న కేటగిరీల తర్వాత మిగిలిన సీట్లను అర్హత సాధించిన అభ్యర్థులతో మెరిట్ ఆధారంగా భర్తీ చేయాలి. ఇంకా సీట్లు- ఖాళీగా ఉంటే, అర్హత పరీక్షలో 45శాతం రిజర్వ్ కేటగిరీల అభ్యర్థులకు 40శాతం మార్కులు సాధించిన అభ్యర్థులతో భర్తీ చేయాలి.

## నటి రన్యారావుకు ఏడాది జైలు

బెంగళూరు,జూలై17(ప్రజాజ్యోతి): అక్రమంగా బంగారం తీసుకొస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయి సంచలనం సృష్టించిన కన్నడ నటి రన్యారావు కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. రన్యారావుకు ఏడాది పాటు జైలు శిక్ష పడింది. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ బోర్డు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో రన్యారావుతో పాటు- మరో ఇద్దరు నిందితులైన తరుణ్ కొండారు రాజు, సాహిల్‌లకు కూడా ఇదే శిక్ష విధించినట్లు బోర్డు తెలిపింది. అక్రమ రవాణాకు సంబంధించి బలమైన ఆధారాలు ఉన్న నేపథ్యంలో శిక్షా కాలంలో వారు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని తెలిపింది. దీంతో ముగ్గురు నిందితులు ఏడాది పాటు- జైల్లోనే ఉండాల్సిఉంది. ఈ కేసులో ప్రతి మూడు నెలలకు ఒకసారి విచారణలు జరుగుతాయని పేర్కొంది. ఇలా ఏడాది వరకు కొనసాగుతాయని వెల్లడించింది. దుబాయ్ నుంచి బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ మార్చి తొలి వారంలో రన్యారావు బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది.

## స్వచ్ఛ షహర్‌గా హైదరాబాద్ ఎంపిక

మొదటిపేజీ తరువాయి..

విజ్ఞాన్ భవన్ లో గృహనిర్మాణ , పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డును పురపాలక పట్టణాభివృద్ధి కార్యదర్శి డా కె ఇలాంబరితి, కమిషనర్ ఆర్ వి కర్ణన్ లు స్వీకరించారు.

## రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్

మొదటిపేజీ తరువాయి..

చేసింది. 2008లో గురుగ్రామ్‌లోని శికోపుర్ ఏరియాలో జరిగిన ల్యాండ్ డీల్ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలైంది. వద్రాకు చెందిన స్కైలైట్ హాస్పిటాలిటీ కంపెనీ సుమారు 3.53 ఎకరాల స్థలాన్ని కేవలం 7.5 కోట్లకు ఖరీదు చేసింది. అయితే ఆ భూమిని తర్వాత డీఎల్ఎఫ్ కంపెనీకి సుమారు 58 కోట్లకు అమ్మేసింది. ఎటువంటి డెవలప్‌మెంట్ చేపట్టకుండానే ఎక్కువ ధరకు ఆ భూమిని అమ్మేశారు. అయితే అక్రమ రీతిలో రాబర్ట్ వద్రా సుమారు 50 కోట్లు లాభం పొందినట్లు ఈడీ ఆరోపించింది. ఈ కేసులో 18 గంటల పాటు రాబర్ట్ వద్రాను ఈడీ విచారించింది. హర్యానాలో హుడా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఈ ల్యాండ్ డీల్ జరిగింది. అక్రమ అమ్మకంలో ఇతర రాజకీయ నేతలు కూడా ఉన్నారు.

2012లో అశోక్ ఖేమ్కా అనే అధికారి ఆ ల్యాండ్ ముటేషన్‌ను రద్దు చేయడంతో ఈ కేసు బయటకువచ్చింది. ఈ క్రమంలో రాబర్ట్ వాద్రాపై షికోపుర్ ల్యాండ్స్ వ్యవహారానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బండికి నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

అదేరోజు పీఆర్వో మధు, పీఏ ప్రవీణ్ ల స్టేట్ మెంట్‌ను రికార్డ్ చేయనున్నారు. గురువారం కేంద్ర మంత్రి నివాసానికి వచ్చిన సిట్ అధికారులు నోటీసులందించారు. కొద్దిరోజుల క్రితమే బండి సంజయ్ వ్యక్తిగత డ్రైవర్ రమేశ్ ను పిలిచి స్టేట్ మెంట్ రికార్డు చేశారు. కాగా.. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివిధ పార్టీలకు చెందిన ఫోన్లను గత ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో సిట్ పలువురు నేతలను పిలిచి వాంగ్మూలం తీసుకుంటోంది. తాజా బండి సంజయ్ స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేయనుంది. గురువారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన పాపాల వల్లే పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని జూబ్లీహిల్స్ ఏసీపీ లేఖ రాసిన నేపథ్యంలో ఆయన స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుంచి నోటీ-సులు వచ్చాయి. నాతో పాటు- నా కుటుంబం, సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. పడకగదిలో దంపతుల మాటలూ ట్యాప్ చేసి జీవితాలను నాశనం చేశారు. నాకు తెలిసిన, నా వద్ద ఉన్న సమాచారం పోలీసులకు తెలియజేస్తానని బండి సంజయ్ అన్నారు.

## బీఆర్ఎస్ హయాంలో వేల ఫోన్ల ట్యాపింగ్

మొదటిపేజీ తరువాయి..

హాజరయ్యారు. ఈ కేసులో సాక్షిగా తీన్మార్ మల్లన్న స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డ్ చేశారు. విచారణ అనంతరం మల్లన్న మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టు సానుభూతిపరులనే ఆరోపణలతో మా ఫోన్లు ట్యాపింగ్ చేశారన్నారు. బీఆర్ఎస్ హయాంలో తన రెండు ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయని తెలిపారు. అప్పటి ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా, ప్రజల అభిష్టానికి మద్దతుగా పోరాడుతున్నాననే నా ఫోన్ ట్యాప్ చేశారన్నారు. నాతో పాటు నా అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని.. మా కదలికలు తెలుసుకోవడానికి ట్యాపింగ్‌కు పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రజల ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం అప్పటి ప్రభుత్వానికి ఏమి వచ్చిందని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ తీవ్రమైన నేరమని.. ట్యాపింగ్‌కి పాల్పడిన వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ట్యాపింగ్ విషయంలో నా అభిప్రాయాన్ని సిట్ అధికారులకు చెప్పానని.. అవసరమైతే మళ్ళీ పిలుస్తామని అధికారులు చెప్పారని తెలిపారు.

## సమన్వయంతో సమస్యల పరిష్కారమే లక్ష్యం

– కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 17, (ప్రజాజ్యోతి) : జిల్లా అభివృద్ధిలో కీలక అంశాలపై శాఖల మధ్య సమన్వయం అవసరమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాదకద్రవ్యాల నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, నకిలీ విత్తనాల అమ్మకాలు, స్కానింగ్ కేంద్రాల తనిఖీలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, విత్తన దుకాణాల్లో నిరంతరం తనిఖీలు జరపాలని, రైతులకు నష్టం జరగకుండా తక్షణ స్పందనతో వ్యవహరించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా ఇప్పటివరకు 32 బాల కార్మికులు గుర్తించగా, 19 కేసులు నమోదయ్యాయని చెప్పారు. చిన్నారులను ప్రభుత్వ వసతిగృహాల్లో చేర్చాలని, యజమానులపై కేసులు నమోదు చేసి వ్యాపార లైసెన్సులు రద్దు చేయాలన్నారు. బాల్యవివాహాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఏడాది 12 బాల్యవివాహాలు అడ్డుకున్నామని తెలిపారు. పాఠశాలల్లోని 72,876 విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాలపై అవగాహన కల్పించామని చెప్పారు. పీసీ–పీఎన్‌డీటీ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ఎంపీల చట్టవిరుద్ధ కార్యకలాపాలపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నిబంధనలకు విరుద్ధంగా చికిత్సలు చేసేవారిపై కేసులు నమోదు చేయాలనీ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ చట్టం అమలులో ఇప్పటివరకు 51 కేసులు నమోదవగా, 39 కేసులకు పరిహారం చెల్లించామని, 12 కేసులు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు 73 కేసులు నమోదు కాగా, 145 మంది అరెస్టయ్యారని, 525 కేజీల 305 గ్రాముల గంజా సీజ్ చేశామని వెల్లడించారు. స్కూల్, కాలేజీల సమీపంలోని 400 మీటర్ల పరిధిలో గుట్కా, సిగరెట్లు విక్రయించదాన్ని నిషేధించనున్నట్లు తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని, రోడ్ సేఫ్టీ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత శాఖలను కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా నిరోధించేందుకు ఎన్ ఎచ్ ఏ ఐ, ఆర్ అండ్ బి శాఖల ద్వారా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా కడ్తాల్, సోన్ గ్రామస్తులు, ఇతర గ్రామాల పరిధిలోని నేషనల్ హైవే రూట్లపై ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే వేగ నియంత్రణ సూచికలు, హెచ్చరిక బోర్డులు, స్లో డౌన్ జోన్‌లను ఏర్పాటు చేయాలని, ప్రమాదకర ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు కూడా రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో బిక్షాటన నిర్మూలన, ట్రాఫిక్ సమస్యలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బాల్యవివాహాల నియంత్రణలో సంక్షేమ, పోలీసు శాఖల మధ్య సమన్వయం కొనసాగుతుందన్నారు. చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నియంత్రణకు తనిఖీలను తీవ్రతరం చేశామని, ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ సమావేశంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాధిక, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

### జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రామ్ గోపాల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 17, (ప్రజాజ్యోతి) : బాలశక్తి కార్యక్రమంలో భాగంగా గురువారం సోన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రామ్ గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్డిఎం మాట్లాడుతూ, విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను అర్థం చేసుకోవడం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, పొదుపు, తదితర బ్యాంకింగ్ కార్యకలాపాలు అన్ని ఆర్థిక అక్షరాస్యత కిందికి వస్తాయన్నారు. బ్యాంకుల్లో ఉపయోగించే వివిధ రకాల ఫారములను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల కుటుంబాల నిత్యజీవితంలో అవసరమగు పంట, విద్య, గృహ, వాహన, తదితర వివరాలను అర్థమయ్యేలా విద్యార్థులకు చెప్పారు. విద్యార్థులకు పొదుపుపై అవగాహన కల్పిస్తూ భవిష్యత్తు కోసం ఆర్థికంగా ఇప్పటి నుంచే స్థిరమైన ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలన్నారు. చిన్నచిన్న పొదుపులను అలవాటు చేసుకోవాలని సూచించారు. నేటి సాంకేతిక యుగంలో ఎన్నో ఆర్థిక నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల అందరూ అప్రమత్తంగా ఉండాల న్నారు. బ్యాంకు రుణాలు పొందుటలో కీలకపాత్ర వహించే సివిల్ స్కోర్ విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గోవింద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ కాలనీలో దీర్ఘకాలిక వ్యాధుల పరీక్షలు



ఖానాపూర్ జులై 17(ప్రజాజ్యోతి) : ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి హాజరంలో పట్టణంలో గల డబుల్ బెడ్ రూమ్ కాలనీలో అక్కడ నివసిస్తున్న ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధుల పట్ల పరీక్షలను నిర్వహించారు ఈ కార్యక్రమం ఐ సి టి సి కౌన్సిలర్ రఘు చందర్ ఎన్జి అన్వర్ ఆధ్వర్యంలో అవగాహనతో పాటు ప్రజలకు పరీక్షలను నిర్వహించారు ఇందులో 46మందికి హెచ్ఐవి సహ అన్ని పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు స్థానిక ఎంఐఎం అధ్యక్షులు షేక్ ఖలీల్ అయాన్ అఫ్సర్ జమీర్ తదితరులు పాల్గొన్నారు

### మహారాష్ట్రలోని గాంధీ బాపు సేవాగ్రాం ఆశ్రమంలో

## శ్రమదానం చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్







ఖానాపూర్ జులై 17(ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మహాత్మా గాంధీ సేవ దృక్పథంలో భాగంగా ఆ బాటను అలవర్చుకునేందుకు పార్టీ శ్రేణులకు కేంద్ర నాయకురాలు మీనాక్షి నటరాజన్ నాలుగు రోజుల పాటు శ్రమదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మహారాష్ట్రలోని వర్ధలోని సేవాగ్రాం మహాత్మా గాంధీ నాలుగు రోజుల క్యాంపులో భాగంగా గురువారం ఉదయం గోశాలలో శ్రమదానం నిర్వహించారు. పరిసరాల చుట్టూ ఉన్న చెత్తను తొలగించారు. అనంతరం మధ్యాహ్నం భోజన సమయంలో పర్యాటకులకు ఎమ్మెల్యే స్వయంగా భోజనాన్ని వడ్డించారు. చక్రాన్ని తిప్పుతూ నూలు అద్దారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. స్వాతంత్ర్య సంగ్రామానికి సేవాగ్రాం ఆశ్రమం ఊపిరి పోసిందన్నారు. బాపూజీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అహింసాయుత మార్గాన్ని అనుసరిస్తూ, బాపు చూపిన బాటలో నడవాలని పిలుపు నిచ్చారు. వీరితో తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంక్షరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. మహనీయుల సేవా దృక్పథాన్ని అందరూ అలవర్చుకోవాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కోరారు.

## రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయి వసతులు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





కాగజ్ నగర్ రూరల్: జులై 17 (ప్రజాజ్యోతి) : నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయి వసతులు కల్పించి లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి విద్యుత్, రోడ్లు భవనాలు, హౌసింగ్, మిషన్ భగీరథ శాఖల అధికారులు, తహసిల్దార్లతో కలిసి బోరిగం గ్రామ శివారులో నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయిలో వసతులు కల్పించి మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేసే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు పడక గదల ఇండ్లలో లబ్ధిదారులకు అవసరమైన వసతులను పూర్తి స్థాయిలో కల్పించాలని తెలిపారు. మొత్తం 12 బ్లాక్ లలో 228 రెండు పడక గదుల ఇండ్లను నిర్మించడం జరిగిందని, ఇంకా మిగిలి పోయిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సౌకర్యం, మిషన్ భగీరథ త్రాగునీరు, పెయింటింగ్, కిటికీలు, తలుపులు, అంతర్గత రహదారుల నిర్మాణాలు ఇతర అన్ని పనుల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. త్వరలో మంత్రుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించేందుకు ఇండ్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్. ఈ. శేషరావు, హౌసింగ్ పి.డి.వేణుగోపాల్, మండల తహసిల్దార్ మధుకర్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పోషక ఆహార లోపాన్ని నియంత్రించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 17 ప్రజాజ్యోతి : పిల్లలలో పోషక ఆహార లోపం నిష్పత్తిని తగ్గించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి యూనిసెఫ్ ప్రతినిధులతో జిల్లాలో పోషక ఆహార లోపం కలిగిన పిల్లల నిష్పత్తిని తగ్గించడానికి తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పిల్లలలో పోషక ఆహార లోపం కలిగిన వారిని గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి పోషక ఆహార లోపం గల వారిని గుర్తించాలని వారికి సకాలంలో పోషక ఆహారం అవసరమైన మందులు అందించి పోషకాహారాలు లోపాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోషకాహార లోపం నిష్పత్తిని తగ్గించేందుకు చిన్న పిల్లలకు సరైన సమయంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. జిల్లాలో పోషకాహార సంబంధిత ప్రయత్నాలకు యూనిసెఫ్ బృందం సహకారంతో క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, యూని సెఫ్ పోషకాహార నిపుణురాలు డా.ఖ్యాతి తివారి, న్యూట్రిషన్ ఆఫీసర్ రేష, బృంద సభ్యులు సంబంధిత అధికారులు తదితరులుపాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 17, (ప్రజాజ్యోతి) : జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటల విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆయిల్ పామ్ పంటల సాగుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకం లో భాగంగా జిల్లాకి 4500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకి నీటి వసతి ఉన్న రైతులను గుర్తించి, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలన్నారు. చిన్న, సన్నకారు రైతులను ఉపాధిహామిలో అర్హులైన రైతులను గుర్తించి పామ్ ఆయిల్ పంటపై అవగాహనా కల్పించాలని సూచించారు. భారతదేశ వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని, తదనుగుణంగా రైతులు అధునాతన పంటలను సాగు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుందన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహకం తో పాటు అవసరమైన సాంకేతిక సహకారాన్ని కూడా అందిస్తుంది అన్నారు. ఆయిల్ పామ్ పంటకు అనుబంధంగా ఇతర పంటలను కూడా పండించవచ్చునని అన్నారు. ఇతర పంటలతో పోల్చితే ఆయిల్ పామ్ సాగు తక్కువ పెట్టుబడి, తక్కువ ఎరువులు, తక్కువ కూలీలు అవసరమవ్వడమే కాకుండా, చీడపీడల ముప్పు కూడా తక్కువగా ఉండి, లాభాలు కూడా అధికంగానే ఉంటాయన్నారు. పంట ప్రారంభం నుంచి మూడు సంవత్సరాల పంట నిర్వహణకు అవసరమయ్యే అన్ని అంశాలలో ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. అధికారులంతా మండలాల వారీగా రైతు వేదికలలో రైతు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల కలిగే లాభాలను వివరించాలని ఆదేశించారు. రైతులకు ఆయిల్ పామ్ పంటల సాగు పై ఎటువంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేయాలని చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేందుకు గుంతలను తవ్వించే కార్యక్రమం చేపట్టాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆయిల్ పామ్ పంటల విస్తీర్ణం పెంచేందుకు సహకారం అందివ్వాలని తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి కలెక్టర్ ఉద్యాన దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఇన్ చార్జి డిఆర్డివో శ్రీనివాస్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, ప్రియునిక్ కంపెనీ డీజీఎం, క్షేత్రస్థాయి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

– బంగారం వెండి నగదు స్వాధీనం
– 4 రోజుల్లోనే కేసు చేధించాం
– జిల్లా ఎస్పీ జానకి షర్మిల




నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 17, (ప్రజాజ్యోతి) : రాత్రి వేళలో దుకాణంలో చొరబడి నగదు బంగారం వాహనాలను చోరీ చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను గురువారం చాకచక్యంగా పట్టుకొని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. మహారాష్ట్రలోని ఉమ్రికి చెందిన రాజు సింగ్ మోహన్ సింగ్ భవారి, సేవక్ సింగ్ రఘుభీర్ సింగ్, సుర్దీప్ సింగ్ జానీ ముగ్గురు మద్యానికి జల్సాలకు బానిసలై ఈ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 12న రాత్రి 9 గంటలకు బయలుదేరిన వీరు కనకాపూర్ పెట్రోల్ బంక్ సమీపంలోని ద్విచక్ర వాహనం నెంబర్ టిఎస్ 18-7614 బైక్ దొంగలించారు. అక్కడే తాళం వేసి ఉన్న ఓ బంగారు దుకాణానికి వెళ్లి తాళాన్ని పగలగొట్టి అందులోని బంగారం, వెండి ఆభరణాలను దొంగలించారు. అనంతరం తిరిగి ఊరికి తిరుగు ప్రయాణమై మార్గమధ్యంలో కుంటాల మండలం కల్లూరు గ్రామంలో తాళాలు వేసి ఉన్న దుకాణాలను ఇనుపరాడ్తో పగలగొట్టి ఆ దుకాణంలోని వెయ్యి రూపాయలు మరో దుకాణం 1500 దొంగలించి ఇంటికి వెళ్ళిపోయారు. వరుస దొంగతనాలు జరగడంతో నిర్మల్ జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ దొంగతనాన్ని పాల్పడిన ముగ్గురు బంగారు ఆభరణాలను విక్రయించడానికి గురువారం నిర్మల్ చేరుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు గాంధీ చౌక్‌లో ఈ బంగారు ఆభరణాలను విక్రయిస్తుండగా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు ఎస్పీ వివరించారు .నిందితుల దగ్గర నుండి 2.7 కిలోల వెండి 17 గ్రాముల బంగారం 2500 నగదు ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**4 రోజుల్లోనే కేసు చేదించాం :** దొంగతనం జరిగిన కేవలం నాలుగు రోజుల్లోనే కేసు చేధించి నిందితులను అరెస్టు చేయడంతో ఎస్పీ జానకి షర్మిల పోలీసులను అభినందించారు .ప్రతిభ కనబరిచిన సిఐ గోవర్ధన్ రెడ్డి ఎస్సైలు శ్రీనివాస్ ప్రదీప్ ,అశోక్ ,సిబ్బంది జగన్, తిరుపతి, సతీష్, సంతోష్, కిరణ్, గణేష్, వినోద్‌లను అభినం దించారు. అనుమానస్పద వ్యక్తులు తెరాస పడితే సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

## రైతు ఉరి వేసుకుని ఆత్మహత్య...



బెజ్జూరు జూలై 17(ప్రజాజ్యోతి): మండలంలోని కొత్తగూడ గ్రామానికి చెందిన లెందుగూరి భీమ్రావు (55) అనే వ్యక్తి గురువారం తన పత్తి చేనులో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం. మృతుడి భార్య విమల గత ఆరేళ్ల క్రితం మృతి చెందగా, అప్పటినుంచి తాగుడుకు బానిస అయ్యాడు. మద్యం మత్తులో తరచూ చనిపోతా అంటూ బెదిరించేవాడని, ఈ క్రమంలో మద్యం మత్తులో తన పత్తి చేనులో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై తెలిపారు. పత్తి చేల వైపు వెళ్లిన రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు వివరాలు సేకరించారు. మృతుడి కుమారుడు అశ్విక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ః–

35

నీటమునిగిన పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే...

బెజ్జూర్ జూలై17(ప్రజా జ్యోతి) : మండలంలోని సోమిని .తలాయి .తిక్కపల్లి గ్రామాల్లో వ్యవసాయం చేస్తున్న రైతుల పంట పొలాలు, పత్తి పంటలు అన్ని నీట మునగడంతో రైతులు ఆవేదనా చేందుతున్నారు. నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు అన్ని నీటమునిగాయి. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వెంటనే స్పందించి రైతులను పరామర్శించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోనేరు నాయకులు, కార్యకర్తలు,కోనేరు అభిమానులు, భాదితులు తదితరులు పాల్గొన్నారు.

### కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు తరిమెల నాగిరెడ్డి గార్ల సంస్మరణ సభ కరపత్రాలు ఆవిష్కరణ



జైనూర్ జులై 17 (ప్రజా జ్యోతి) : కొముర0 భీం అసిఫాబాద్ జిల్లా జైనుర్ మండల కేంద్రంలోని భారత విప్లవద్యమ రథసారథులు కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు తరిమేల నాగిరెడ్డి గార్ల సంస్మరణ సభ కరపత్రాలను గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకులు కూటికె శంకర్ సిడం దార్ము లు జైనూర్ మండలంలోని అవిష్కరించారు. ఈ సందర్భంగా ఈనెల 27న ఉట్నూరు మండలంలోని హెచ్ కే జి ఎన్ మినీ ఫంక్షన్ హాల్ లో ఈ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు తరిమెల నాగిరెడ్డి గార్లు ఈ నెల జూలై మాసంలోనే అమరులైనారు. ఈ ఇద్దరు నాయకులు తమ రాజకీయ జీవితాన్ని విద్యార్థి దశ నుండి ప్రారంభించారని నాలుగు దశాబ్దాలుగా బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం అనేక పోరాటాలు నిర్బంధాలను ఎదుర్కొంటూ తెలంగాణ రైతంగా సాయుధ పోరాటంలో ముందు వరుసలో ఉండి భూమి భుక్తి విముక్తి కోసం పోరాటాలు చేశారన్నారు. ఈ సభకు కార్మికులు కర్షకులు మేధావులు విప్లవ అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం నాయకులు గేడం జంగు. మేస్రామ్ జంగు లు రైతుతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి

– అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 17, (ప్రజాజ్యోతి) : అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన వసతులు, ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు అనుకూలమైన, శుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని, పిల్లలు ఆనందంగా ఉండేలా కేంద్రాల్లో ఆకర్షణీయమైన పెయింటింగ్స్, ఆట బొమ్మలు ఉండేలా చూడాలని సూచించారు. సరైన లైటింగ్, నాణ్యమైన, రుచికరమైన ఆహారం, శుభ్రత, పచ్చదనం వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పిల్లలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీడీపీఓలు నాగమణి, నాగలక్ష్మి, సరిత, అంగన్వాడీల పర్యవేక్షకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజూరా లో మొక్కలు నాటిన మండల ప్రత్యేక అధికారి జీవరత్నం



ఖానాపూర్ జూలై 17 (ప్రజాజ్యోతి) : వనమహోత్సవంలో భాగంగా ఖానాపూర్ మండలం ప్రత్యేక అధికారి జీవరత్నం రాజు రా గ్రామంలో మొక్కలు గురువారం నాటారు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సునీత పంచాయితీ అధికారి రత్నాకర్ రావు పరాంకుశం నరసింహ చారి రాజూరా తాజా మాజీ సర్పంచ్ తోపాటు ఐకెపి అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని కాపాడాలని జీవరత్నం అన్నారు ఖానాపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల లోని పాఠశాలలు ప్రధాన రహదారులపై మొక్కలు నాటుతున్నమన్నారు వీటిని కాపాడాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని గుర్తు చేశారు

## యూరియా కోసం పిఎసిఎస్ ముందు రైతులు పడిగాపులు





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 17 (ప్రజా జ్యోతి):** అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు యూరియా కోసం మఖ్తల్ ప్రాథమిక వ్యవసాయ కార్యాలయం ముందు ఉదయం నుండి క్యూలైన్లో ఉన్న ఎండ వేడిమికి రైతులు తట్టుకోలేక లైన్లో పాస్ పుస్తకాలని ఆధార్ కార్డులులను క్యూలో ఉంచిన సంఘటన నారాయణపేట జిల్లా మఖ్తల్ పిఎసిస్ కార్యాలయం ముందు చోటుచేసుకుంది. ప్రస్తుత వర్షాలు కురుస్తున్నందుకు ప్రతి రైతు వరి సాగు చేసుకుంటున్నారు. అందుకు తగ్గట్టుగా యూరియా ఎరువులను అందుబాటులో ఉంచాల్సి ఉండగా వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. మఖ్తల్ పరిధిలో ఎరువులను పిఎసిఎస్ నుండి రైతులకు సకాలంలో యూరియాని అందిస్తున్నామని చెప్పడంతో సమాచారం తెలుసుకున్న రైతులు గురువారం ఉదయం యూరియా కోసం పిఎసిఎస్ కార్యాలయం వచ్చి రైతులు ముందు క్యూ కట్టారు. రిజర్వాయర్ చెరువుల కింద వేలాది ఎకరాల సాగు బడికి వచ్చిన పాసుబుక్ ఉన్న ప్రతి రైతుకు రెండు బస్తాల యూరియాను ఇస్తామనడం సరికాదని, పొలం పనులు వదులుకొని రోజంతా పిఎసిఎస్ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తుంటే రెండు యూరియా బస్తాలే ఇస్తున్నారని రైతులు, మహిళా రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సాగు బడికి అనుగుణంగా యూరియాను అందుబాటులో ఉంచకుంటే పెద్ద ఎత్తున ఆందోళన లేవదీస్తామని రైతులు అంటున్నారు.

## జటప్రోలులో ముఖ్యమంత్రి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

– రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి

– ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ : జులై 17 ప్రజాజ్యోతి** కొల్లాపూర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాటి పర్యటనకు జిల్లా అధికార యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లను చేస్తుంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి పర్యటన ను విజయవంతం చేసేందుకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. కలెక్టర్ ఇతర జిల్లా అధికారులతో సీయం పర్యటనకు సంబంధించిన కార్యక్రమాలపై మంత్రి జూపల్లి సమీక్ష చేసి ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా పర్యటన సజావుగా జరిగేలా పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, పోన్నం ప్రభాకర్,అనసూయ సీతక్క,వాకిటి శ్రీహరి,అడ్లూరి లక్ష్మణ్,ఎంపీ మల్లు రవి ఇతర ప్రజా ప్రతినిధులు,వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. - సీయం పర్యటన వివరాలుశుక్రవారం మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట్ ఏయిర్ పోర్టు నుంచి బయలుదేరి మ :1:45కు జటప్రోలుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1:55కు జటప్రోలు మదనగోపాల స్వామిని దర్శించుకుంటారు. మ:2:10గంటలకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనం నిర్మాణానికి శంకుస్థాపన,2:20 నుంచి ప్రసంగాలు,సాయంత్రం 04:15కు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళల స్వయం సహాయ సంఘాల సభ్యులకు పంపిణీ (ఇందిరా మహిళ శక్తి పథకం కింద) చేస్తారు.



## ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్







**దేవరకద్ర జూలై 17 ప్రజా జ్యోతి** తమ ప్రభుత్వము మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, అన్నారు. గురువారము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రం లోని స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో దేవరకద్ర భూత్పూర్ అడ్డాకుల మూసాపేట్ చిన్న చింతకుంట మండలాలకు చెందిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయితో కలిసి ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ పాల్గొన్నారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది. ఉచిత బస్ ప్రయాణమే కాకుండా మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చి వారిని, ఆ బస్సులకు ఓనర్లుగా చేసి మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాం. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం తీసుకుంటున్న చర్యల వల్ల పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫాం లు కుట్టే కాంట్రాక్ట్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించాం. వడ్డీలు, చక్ర వడ్డీలు అప్పుల బాధకు కుటుంబాలు బలి కాకుండా మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నం అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పించి, సంవత్సరంలోపే 21 వేల కోట్లకు పైగా రుణాలను మహిళా సంఘాలకు ఇచ్చాము అని ఆయన చెప్పారు. అంతేకాక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుని...మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే వారికి 10 లక్షల ఇన్సూరెన్స్ లోన్ బీమా అందిస్తున్నాం. మహిళలు వంటగదికే పరిమితం కాకుండా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నం, పెద్దపెద్ద కార్పొరేట్లకే పరిమితమైన పరిమితం అయిన సోలార్ విద్యుత్ ప్లాంట్లను మహిళా సంఘాలకు అప్పగించారు. రేవంత్ రెడ్డి, మహిళలకు పెద్దన్నగా ఉంటూ అండగా ఉంటూ ప్రజా పాలన అందిస్తున్నారు. ఈ ఐదేళ్ల పాలనలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది, ఇప్పటికే మొదటి ఏడాదిలో మహిళ సంఘాలకు 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చాం అని ఆయన చెప్పారు. 10 సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీ మహిళా సంఘాలను గాలికి వదిలి వేశారని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం మనందరిది. సమాజంలో కుటుంబ వ్యవస్థ కీలకం. ఆ వ్యవస్థను నడిపేది మహిళ. వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తే రాష్ట్రం ముందుకు సాగుతుందని నమ్మి ఇందిరమ్మ ఇండ్లు కూడా మహిళల పేర్ల మీదే ఇచ్చాము అని ఆయన తెలిపారు. అంతేకాక ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం అని ఆయన చెప్పారు. ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 కే సిలిండర్, 10 లక్షల, ఆరోగ్యశ్రీ రెండు లక్షల రుణమాఫీ, 500 బోనస్, 13000 వేల కోట్లు వెచ్చించి రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్నం అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యం, తెలంగాణ మహిళలు..మహిళ సాధికారతలో దేశానికి ఆదర్శంగా నిలవాలి, ఇతర రాష్ట్రాలన్నీ మన రాష్ట్రం నుంచి ప్రేరణ పొందేలా రూపొందిస్తున్న ప్రభుత్వ పథకాలను మహిళా సంఘాలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి, మీ ప్రేమ, అభిమానాలు, ఆశీర్వాదం ప్రజా ప్రభుత్వం పై ఉండాలి. తదనంతరం మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీకి ఇచ్చిన అద్దె బస్సుల గాను రెండు నెలలకు వచ్చిన ఆదాయం 1 లక్ష 38, 936 రూపాయల చెక్ ను, 74 స్వయం సహాయక మహిళ సంఘాలకు 2025-26 సంవత్సరముకు గాను 8 కోట్ల 30 లక్షల రూపాయల చెక్ ను, 6 మంది మహిళ సంఘాల సభ్యులకు లోన్ బీమాకు సంబంధించి 2 లక్షల 38వేల రూపాయల చెక్కును, 1035 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలకు సంబంధించి 3 కోట్ల 44 లక్షల రూపాయల చెక్ ను, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ.. పట్టణ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలకు సంబంధించిన 65 లక్షల 29 వేల రూపాయల చెక్ లను జిల్లా కలెక్టర్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మహిళా సంఘాలకు చెక్కులను ఎమ్మెల్యే పంపించేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, అధ్యక్షులు సయ్యద్ ఫారుక్ అలీ. గోవర్ధన్ రెడ్డి రాంపండు శ్రీనివాస్ రెడ్డి దేవస్థానం చైర్మన్ నరసింహారెడ్డి, రఘు వర్మ శ్రీనివాసులు ఆర్డీవో నవీన్, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు, రాము కిరణ్ ఈగ మండలాలకు చెందిన అన అధికారులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## బ్రదర్స్ మొబైల్ ప్రారంభం




**దేవరకద్ర జూలై 17 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా గురువారము బ్రదర్స్ మొబైల్ షాప్ ను మణెమ్మ ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేదరి సంఘం రాష్ట్ర కార్యదర్శి కోన రాజశేఖర్, కురుమూర్తి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, రాంపండు,శ్రీనివాస్ సాగర్, శేఖర్, జంగం రవి, మాజీ ఎంపీటీసీ జగన్మోహన్ రామజనేయులు, మీసేవ వెంకట్ రామస్వామి రాంబాబు ఖాజమైనుద్దీన్ మైనార్టీ సంఘం నాయకులు సిపిఐ(యం ఎల్)మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్, సాంబశివుడు, టి యు సి ఐ జిల్లా నాయకులు బాలు,పుట్ట రాజు, బాలస్వామి,కే.గణేష్, పిడిఎసు యూ జిల్లా నాయకులు శివతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**దేవరకద్ర జూలై 17 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని నాగన్న పల్లి గ్రామానికి చెందిన బాల్ రెడ్డి కి గురువారము సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుల్ల ప్రేమ్ కుమార్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మండలం అధ్యక్షులు గోపాల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సిరెడ్డి మాధవరెడ్డి ఏ లక్ష్మారెడ్డి డి లక్ష్మారెడ్డి శ్రీధర్ రెడ్డి శీను ఉప సర్పంచ్ మైబు అంకిల రాములు గద్మలి సత్తన్న హరిజాన్ చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఉత్పత్తి చేసిన పత్తి విత్తనాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలి

– దీనికి పూర్తి బాధ్యత కంపెనీయే వ్యవహరించాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్







**గద్వాల జూలై17(ప్రజా జ్యోతి ప్రతినిధి)** :రైతులు ఉత్పత్తి చేసిన పత్తి విత్తనాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని,ఎలాంటి సమస్యలు రాకుండా విత్తన కంపెనీలు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.గురువారం ఐడీఓసీ సమావేశ హాల్‌లో పత్తి విత్తన కొనుగులుపై వ్యవసాయ శాఖ అధికారులు,సీడ్ కంపెనీల ప్రతినిధులు,సీడ్ ఆర్గనైజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని అధిక ప్రాధాన్యతను ఇస్తుందని,రైతులకు ఇబ్బంది కలగకుండా వారు పండించిన పత్తి విత్తనాలను కచ్చితంగా కొనుగోలు చేయాలని ఆదేశించారు.పత్తి విత్తనాలు జిల్లాలో ప్రధాన ఆదాయ మార్గమని జిల్లాలో 40 వేల ఎకరాల్లో రైతులు పత్తి విత్తన సాగు చేస్తున్నారని తెలిపారు.35 కంపెనీల ద్వారా పంపిణీ చేసిన విత్తనాల ప్రకారంగా రైతులు పండించిన సీడ్ పత్తి విత్తనాలను వారికి లాభం చేకూరే విధంగా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని సూచించారు.రైతుల అపోహలను తొలగించే విధంగా కంపెనీలు పండిన పూర్తి విత్తనాలను కొనుగోలు చేస్తున్నట్లు లిఖితపూర్వక హామీ పత్రం వెంటనే సమర్పించాలని ఆదేశించారు.రైతుల శ్రమను వృథా చేయకుండా వారు పండించిన పంట మొత్తాన్ని సీడ్ కంపెనీలు తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఆదేశించారు.గత రెండు రోజులుగా జిల్లాలో ఏర్పడిన సమస్యను పరిష్కరించే విధంగా పూర్తి సహకారం అందించాలని కంపెనీ ప్రతినిధులు కలెక్టర్ సూచించారు.రైతుల హక్కులను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు.రైతులు ఎలాంటి అపోహాలను ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, గత రెండు రోజులుగా బింగి దొడ్డిలో నాలుగు గంటల పాటు రోడ్డుపై రైతుల ధర్నా వల్ల అనేక లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తాయని తెలిపారు.ఇలాంటి సమస్యలు మునుముందు జరగకుండా జాగ్రత్తలు వహించాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే జిల్లా యంత్రాంగం,పోలీస్ శాఖకు ముందుగానే తెలియజేయాలన్నారు.గత 30 సంవత్సరాలుగా పాటించిన నిబంధనల ప్రకారం రైతుల పండించిన పత్తి విత్తనాలను కంపెనీ యజమానులు,విత్తన ఆర్గనైజర్లు కొనుగోలు చేసి సమస్య పరిష్కారానికి సహకరించాలన్నారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలుస్తుందని,వారికి న్యాయం జరిగేలా ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈరోజు జరిగిన సంఘటనలపై అపోహాలు నమ్మరాదన్నారు. రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తిన జిల్లా యంత్రాంగానికి తెలియపరిచినట్లయితే తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.సీడ్ కంపెనీలు,ఆర్గనైజర్లతో మాట్లాడి,సీడ్ పత్తి రైతులు పండించిన చివరి గింజ వరకు కొనేలా కంపెనీల ప్రతినిధులను ఒప్పించడం జరిగిందన్నారు.వారి వద్ద నుండి ఈ మేరకు లిఖితపూర్వక హామీ పత్రం తీసుకోవడం జరిగిందన్నారు. అపోహలను నమ్మవద్దని రైతులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ సుచరిత,జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,ఏ డి ఎ సంగీతలక్ష్మి,సీడ్ కంపెనీల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు




**దేవరకద్ర జులై 17 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో గురువారం ముదిరాజ్ ముద్దుబిడ్డ పండగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర వైద్యశాలలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు వెంకట్రాములు,టికే బుచ్చన్న, సీలబీసు చెన్నప్ప,టీసీ శ్రీనివాస్, ఆంజనేయులు, శ్రీనివాసులు,నరసింహ నరేష్ ,నరేందర్, భాస్కర్, వెంకటేష్, రఘు, యాదయ్య, ఉషన్న, రంజిత్, నాగరాజు,ప్రవీణ్,వెంకటేష్, వీరేష్, వినోద్, గణేష్ మరియు ముదిరాజ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి గ్రామానికి బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్ : జులై 17 ప్రజా జ్యోతి** తెలకపల్లి మండలానికి చెందిన పెద్దపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ అంశాన్ని గమనించిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తూ నాగర్ కర్నూల్ నుండి పెద్ద ముద్దునూర్, పెద్దపల్లి,పెద్దూరు,తెలకపల్లి నుండి గురువారం బస్సును ప్రారంభించారు. అనంతరం బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజల అవసరాలను పరిగణలోకి తీసుకుని,బస్సు సౌకర్యం కల్పించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఏడవ వార్డులో కంప చెట్లు తొలగించండి



**దేవరకద్ర జూలై 17 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపల్ కేంద్రంలో ఏడవ వార్డులో వాల్మీకి ఏరియాలో విపరీతంగా కంపచెట్లు నిండుకొని పోవడం వల్ల అందులో పాములు తిరుగుతున్నాయని దానివలన అ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి సమయంలో ఇంటికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉన్నదని ప్రజలు అంటున్నారు. అలాగే పందులు కూడా విపరీతంగా ఉన్నాయి అని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విపరీతంగా పేర్కొని పోయిన కంపచెట్లను తొలగించాలని ఆ ప్రాంత ప్రజలు గురువారం మున్సిపల్ కమిషనర్ ను కోరారు.



## పెద్దపల్లి-మరికల్ బిటి రోడ్డుకు భూమి పూజ

– కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి – ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి







**నాగర్ కర్నూల్: జులై 17 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే డా కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామంలో కొత్తగా మంజూరు అయిన పెద్దపల్లి%-%మరికల్ బిటి రోడ్డుకు గురువారం ఎమ్మెల్యే డా కూచుకుళ్ళ రాజేష్ రెడ్డ్ శంకుస్థాపన చేసారు. అనంతరం మిషన్ భగీరథ వాటర్ ట్యాంకును ప్రారంభించి, కొత్తగా లబ్ధిదారులకు మాజూరైన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ రమణారావు, మాజీ యంపీటీసీ విజయమ్మ, వెంకటయ్య, మాజీ సర్పంచ్‌లు బాలస్వామి గౌడ్, సత్యపాల్ రావు పాల్గొన్నారు.

## రెండు వేర్వేరు హత్యాయత్నాల కేసులు..

### ఆరుగురు అరెస్ట్

### – హనుమకొండ ఏసీపీ నర్సింహారావు

**హసన్ పర్తి, జూలై-17 (ప్రజాజ్యోతి) :** కాకతీయ విశ్వవిద్యాలయం పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వేర్వేరు హత్యాయత్నాల కేసులను ఛేదించిన పోలీసులు, మొత్తం ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ సంఘటనల గురించి హనుమకొండ ఏసీపీ నర్సింహారావు గురువారం మీడియాకు వివరాలు అందించారు.

హసన్ పర్తి మండలంలోని ముచ్చెర్ల గ్రామానికి చెందిన చిర్ర నరేష్ (30), చిర్ర రాము, చిర్ర సుమన్, పరికిరాల కార్తిక్ అనే నలుగురు యువకులు, ఎర్రగట్టుగుట్ట సమీపంలోని మయూరి వైన్స్ వద్ద మద్యం కోసం వెళ్లగా, అక్కడే ఆటోలో ఉన్న మట్టేడ సంతోష్ అలియాస్ చంటి, ల్యాదెల్ల శ్రీకాంత్, మట్టేడ కరుణాకర్ లతో మాటా మాటా పెరిగి గొడవ చెలరేగింది. గతంలో జరిగిన సంఘర్షణల నేపథ్యంలో కోర్టు కేసు రాజీపై వాదనలు మొదలయ్యాయి. దీనిపై చిర్ర నరేష్, మట్టేడ సంతోష్ పై కులవివక్ష వ్యాఖ్యలు చేస్తూ దాడికి దిగాడు. ఈ ఘర్షణలో మట్టేడ సంతోష్ తలపై బండరాయితో కొట్టడంతో అతను ప్రాణాపాయ స్థితిలో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఘటనలో అడ్డువచ్చిన శ్రీకాంత్, కరుణాకర్ లపై కూడా నిందితులు దాడి చేసినట్టు పోలీసులు తెలిపారు. మరోవైపు, నరేష్‌పై కూడా ప్రత్యర్థులు దాడికి పాల్పడి తల పగలగొట్టినట్టు తెలుస్తోంది. ఈ ఘటనలపై కేసు నమోదు చేసిన పోలీసులు, రెండు వర్గాలనూ అరెస్ట్ చేసి హత్యాయత్నం, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి చట్టాల కింద నమోదు చేసిన కేసులపై విచారణ చేపట్టారు. కేసు నంబరు క్రైమ్ నెంబర్లు .387/2025, 388/2025 లు కాగా, నిందితులను రిమాండ్ కు తరలించినట్టు ఏసీపీ నర్సింహారావు వెల్లడించారు.

## దేవాలయాలను అభివృద్ధిలోకి తీసుకొస్తున్న ప్రభుత్వం





**చిట్యాల(ప్రజాజ్యోతి) జూలై 17 :** రాష్ట్రంలోని దేవాలయాలన్నిటిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండలంలోని చల్లగరిగ గ్రామంలోని అయోధ్య ఆలయం, ముచినపర్తి గ్రామంలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు త్వరలో సిజిఎఫ్ పథకం కింద మంజూరైన నిధులతో అభివృద్ధి చెందుతాయని అన్నారు. పదేళ్లలో గత ప్రభుత్వం ఒక్క యాదగిరిగుట్ట నిర్మాణం తప్ప రాష్ట్రంలో ఎక్కడ ఆలయాలను పట్టించుకోలేదని ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యాదగిరిగుట్టతో పాటు రాష్ట్రంలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నాడని తెలిపారు.

**మహిళా శక్తి సంబరాలు పరిశీలించిన ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ :**
నేడు జరగబోయే ఇందిరా మహిళా శక్తి సంబరాల సభా స్థలాన్ని కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబరాల వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క) హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేయడం కోసం కృషి చేస్తున్నాడని అన్నారు.

**అభివృద్ధిని ఓర్వలేకనే తప్పుడు మాటలు :** నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పనులను చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎద్దేవా చేశారు. నూతనంగా ఏర్పడిన కొత్తపెల్లి గోరు మండలంలో ప్రజా ప్రభుత్వం హయాంలో ఎమ్మార్వో ఎంపీడీవో భవనాలను ప్రారంభించడంతోపాటు మరో రెండు మూడు రోజుల్లో పోలీస్ స్టేషన్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి తక్కువ ధరకే ఇసుకను అందిస్తుంటే ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని వాపోయారు. ఇక నుండి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.

## సేవాతరుణి ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ



**తొర్రూరు, జులై 17 (ప్రజాజ్యోతి) :** లయన్స్ క్లబ్ సేవా తరుణి ఆధ్వర్యంలో లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి-వెంకట్ రెడ్డి ఆర్థిక సహకారంతో గురువారం పట్టణంలో హమాలీలకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ అవసరార్థులకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ సేవా తరుణి ఉద్దేశమన్నారు. హమాలీల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారు నిరంతరం పనిచేయడం ద్వారానే కుటుంబాలను పోషిస్తున్నారని, వారు వినియోగదారులు, వ్యాపారస్తులకు నిరంతరం ఉపయోగపడుతున్నారని, వర్షాకాలంలో తడిచి ఇబ్బందులు పడకుండా పనులు ఆగకుండా ఉండేందుకు హమాలీలకు గొడుగులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంజి ప్రసాద్ రెడ్డి, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 17 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని బొమ్మపూర్ క్రాస్ వద్ద ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టగా కుదురుపల్లి గోదావరి నుండి అధిక లోడుతో వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఆపి తనిఖీ చేయగా పర్మిషన్ లేకపోవడంతో వెంటనే ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

## నర్సంపేట, ఖానాపూర్, దుగ్గొండి పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపిజ







**నర్సంపేట, జులై 17 (ప్రజాజ్యోతి) :** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం నర్సంపేట డివిజన్ పరిధిలోని నర్సంపేట, దుగ్గొండి, ఖానాపూర్ పోలీస్ స్టేషన్లతో పాటు, నర్సంపేట ఏసిపి, దుగ్గొండి సర్కిల్ పోలీస్ కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ అధికారులు పోలీస్ కమిషనర్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ పనీతీరూ, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారిని అడిగి తెలుసుకున్నారు.

## గత ప్రభుత్వం పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

– పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది – ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి
– నూతన రేషన్ కార్డులు పంపిణి చేసిన ఎమ్మెల్యే







**ఆత్మకూరు/ దామెర, జులై 17 (ప్రజాజ్యోతి) :** బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. నిరుపేదల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను అందించిందన్నారు. గురువారం ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని జిఎస్ఆర్ గార్డెన్లో ఆత్మకూరు, దామెర మండలాల పరిధిలోని గ్రామాలలో పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. అంతకు ముందు రేషన్ డీలర్లు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆత్మకూరు మండలానికి చెందిన 428 మంది లబ్ధిదారులకు, అలాగే దామెర మండలానికి చెందిన 518 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. గత 18 నెలలుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమానికి నా మొదటి ప్రాధాన్యత అని, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు, మార్పులు, చేర్పుల కోసం పదేళ్లపాటు నిరీక్షణ చేశారని, రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దూరమయ్యాయి అని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వివిధ గ్రామాల లబ్దిదారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### నర్సంపేట నియోజకవర్గంలో

## అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి





రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట, జులై 17 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం లక్నేపెల్లి నుండి తిమ్మంపేట,మహ్మదాపురం మీదుగా దుగ్గొండికి వెళ్ళడానికి,గిర్నిబావి నుండి నందిగామ వరకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నా విషయం తెలుసుకొని, ఆ గ్రామాలకు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని నర్సంపేట డిపో మేనేజర్ వినతి పత్రం అందచేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాబబ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అని చెప్పి అధికారంలోకి వచ్చి గ్రామాలకు అస్సలు బస్సు సౌకర్యమే కల్పించలేదు, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు మరియు మహిళలకు ఇబ్బంది కలగకుండా అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు..ఈ సమస్య వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం,ప్రజా సమస్యలపైన భారతీయ జనతా పార్టీ తరుపున కొట్లాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహరాములు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చా కన్వీనర్ కునమ్మల్లా పృథ్వీ, శీలం సత్యనారాయణ, కుంభం కోమల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, దుగ్గొండి మండల సీనియర్ నాయకులు నూతనకంటి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు కాథరబాజీ చిరంజీవి, కొండపాక మధు,జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, నియోజకవర్గ నాయకులు, పట్టణ, మండల ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు ప్రమోషన్ల షెడ్యూల్ ప్రకటించాలి



జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య

**తొర్రూరు, జులై 17 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పీజీ హెడ్మాస్టర్,స్కూల్ అసిస్టెంట్ల పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం వెంటనే బదిలీలు ప్రమోషన్ల షెడ్యూల్ ను విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి కొండ నాగ మల్లయ్య డిమాండ్ చేశారు.గురువారం టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగ మల్లయ్య మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల జీతాలు 010 హెడ్ కింద ఇవ్వాలని, మెడికల్ రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులు 5571 మంజూరు చేసి బిఈడి, డి ఈడి అర్హతలు ఉన్న ఉపాధ్యాయులకు ప్రమోషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రఫీ, ఉపాధ్యక్షులు చైతన్య,మల్లయ్య, మండల కార్యదర్శి శంకర్,మధు, వెంకటయ్య, మహేష్, మహేందర్, చిత్రాంజలి, శేషు, సమత ,సంగీత ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు, సుల్తానా, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట పట్టణంలో నూతన షీ టీం కార్యాలయం ఏర్పాటు

– షీ టీం కార్యాలయం ప్రారంభించిన: వరంగల్ కమిషనర్ – షీటీమ్స్‌తో మహిళలకు భద్రత
– వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్








**నర్సంపేట/17జులై/ప్రజాజ్యోతి :** నర్సంపేట డివిజన్ పరిధిలోని మహిళలు,విద్యార్థులకు భద్రతపై భరోసా కల్పించడంలో భాగంగా నర్సంపేటలో ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. నర్సంపేట డివిజన్ పరిధిలో మహిళల భద్రత కోసం నర్సంపేట పట్టణ కేంద్రంలో పోలీస్ సిబ్బంది నివాస సముదాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన షీ టీం కార్యాల యాన్ని వరంగల్ లాంఛనంగా ప్రారంభించగా. నర్సంపేట షీ టీం విభాగం తొలి ఎస్.ఐగా నియమించబడిన స్వాతిని పోలీస్ కమిషనర్ మొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట నూతనంగా ఏర్పాటు చేసిన షీ టీం విభాగం నిర్వహించాల్సినన విధులపై షీ టీం ఏసిపి సదయ్య పోలీస్ కమిషనర్‌కు వివరించగా, మహిళ, కాలేజీ,పాఠశాల విద్యార్థునుల భద్రత కోసం షీ టీం తరుపున కాలేజీ విద్యార్థునులు అకతాయిల నుండి తమకు తాము రక్షించుకొనేందుగాను షీ టీం ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫేన్స్‌లో భాగం విద్యార్థునులకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ అందించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న నర్సంపేట పట్టణంలో పదుల సంఖ్యల ఉన్నత విద్యకు సంబంధించిన కళాశాలతో పాటు, చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో వివిధ అవసరాల కొసం నర్సంపేట నగరానికి వచ్చి పోయే మహిళలతో పాటు స్థానిక మహిళలు, విద్యార్థునులకు భద్రత కల్పించడం కోసమే నర్సంపేటలో షీ టీం విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రస్తుతం మూడు షీ టీంలు పనిచేస్తున్నాయని. ఎవరైన ఆకతాయిలు మహిళలను వేధించిన, లైంగిక వేధింపులు గురిచేసిన తక్షణమే నర్సంపేట టీం విభాగం ఫోన్ నంబర్ 8712552326 సమాచారం అందించాల్సి వుంటుందని. నర్సంపేటలో ఏర్పాటు చేసినట్లే రాబోవు రోజుల్లో జనగామ జిల్లా కేంద్రంలోను షీ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని. అదే విధంగా అవకాశాన్ని బట్టి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరిన్ని షీ టీం బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని. ఈ కార్యక్రమములో ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్, నర్సంపేట,షీ టీం ఏసిపిలు రవీందర్ రెడ్డి, సదయ్య, వరంగల్ పోలీస్ కమిషనరేట్ షీ టీం ఇన్స్‌స్పెక్టర్ సుజాత, నర్సంపేట ఇన్స్‌స్పెక్టర్ రఘు, దుగ్గొండి సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ సాయిరమణ, నర్సంపేట డివిజన్ ఎస్.ఐలు ఇతర పోలీస్‌సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.

## యగిరిలో ఆసరా కమిటీల ఏర్పాటు



**హసన్‌పర్తి, జూలై-16(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం జయగిరి గ్రామంలో బుధవారం ఆసరా పెన్షన్ దారుల కమిటీ సభ్యుల ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జులు ఆరేపల్లి పవన్ మాదిగ, రాజారపక్షపతి మాదిగలు నాయకత్వం వహించారు. సభకు ముఖ్య అతిథులుగా కందుకూరి సోమన్న మాదిగ (జిల్లా ఇంచార్జ్), బండారి సురేందర్ మాదిగ (ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు) హాజరయ్యారు. వారి పర్యవేక్షణలో వి హెచ్ పి ఎస్ సభ్యులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల కమిటీలను ప్రజలతో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు గడిచినప్పటికీ, చేయూత పెన్షన్లను పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఆగస్టు 13న లక్షలాది మంది పెన్షన్ దారులతో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 'యుద్ధభేరి సభ' నిర్వహించి, ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని, పెన్షన్ పెంపు జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**ఎల్కతుర్తి జులై 17 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జిలుగుల గ్రామంలో బండి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుమారులు అయినటువంటి బండి రాజయ్య బండి సుధాకర్‌ను ఎర్రం ప్రభావతి రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేసి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రభావతి రెడ్డి మాట్లాడుతూ. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారికి ఆర్థిక సాయం కింద 5000 వేల రూపాయలు అందజేశారు. వారి ఆత్మకి శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ఆ కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తౌటం తిరుపతి, తంగెళ్ల రాములు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వంగర ఎస్సై దివ్యని సన్మానించిన నాయకులు




**భీమదేవరపల్లి, జూలై 17 (ప్రజాజ్యోతి) :** వంగర ఎస్సై దివ్యను సన్మానించిన అంబేద్కర్ సంఘం, ఎమ్మార్పీఎస్ నాయకులుమాట్ల వెంకటస్వామి, కండె సుధాకర్. గురువారం మండలంలోని వంగర పోలీస్ స్టేషన్లో ఎస్సై దివ్యని మర్యాదపూర్వ కంగా కలిస పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో ప్రజలకు దగ్గరే విధంగా ఒక వినూత్నమైనటువంటి కార్యక్రమం తీసుకుని సైకిళ్లపై గ్రామాల్లో పర్యటన చేస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో కలిసిపోయి కలివిడిగా మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు తెలుసుకుంటూ, ముఖ్యంగా యువతకు డ్రగ్స్ మత్తు పానీయాలపై అవగాహన కల్పిస్తూ ఉన్నత చదువులు చదువుకొని కన్న తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని చెప్పి యువకులకు సందేశాలిస్తూ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలన్నింటికి ప్రత్యేకమైనటువంటి దృష్ట సాధించి గ్రామాలలో ఎలాంటి గొడవలు లేకుండా చేయాలని ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్ ఎస్సైని ఘనంగా సన్మానించారు.

## పదోన్నతి పొందిన ఏఇ రాజేష్ గారికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సన్మానం



**నర్సంపేట, జులై 17 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీలో ఏఈ విధులు నిర్వహిస్తూ, డిఈగా పదోన్నతి పొందిన రాజేష్ ఏఐసిటియు అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మా షూక్ మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే డి ఈ గా పదోన్నతి పొందడం చాలా సంతోషం అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీలో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రజల మన్నన పొందారని అన్నారు. పదవిని ఒక బాధ్యతగా గుర్తించి ఆ పదవికి న్యాయం చేసినప్పుడే విలువ దక్కుతుందన్నారు. వారు చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయి అన్నారు. భవిష్యత్తులో వారు మరెన్నో పదోన్నతులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోనెల శ్రీనివాస్, చందు, అనిల్ మహేంద్ర, గాజుల శ్రీను, పవన్, శ్రీధర్ తేజ పాల్గొన్నారు.

## ఎడమ కాలువ నీటి విడుదల ప్రకటన చేయాలి

హుజూర్ నగర్, జూలై 17(ప్రజాజ్యోతి): సాగర్ ఎడమ కాలువకు వెంటనే నీటి విడుదలపై ప్రకటన చేయాలని



తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి కోరారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో సాగర ప్రాజెక్టులో వానాకాలం పంటకు సరిపడా నీరు సమృద్ధిగా వచ్చిందని, ఇప్పటికే నియోజకవర్గంలో సాగరాయ కట్టు కింద సారయ్య భూములలో వేలాది ఎకరాల్లో వరి నాట్లు వేసేందుకు బావులు, బోర్ల ఆధారం వున్న రైతులు నార్లు పోసుకున్నారని, ఎండలు తీవ్రంగా ఉండడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం దాపురించిందన్నారు. నార్లు పెరిగిపోతున్నాయని నాట్లు వేస్తే నీరందక పొలం ఎండిపోయే ప్రమాదం ఉందని, ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టామని రైతులు ఆందోళనలో ఉన్నారు. ప్రాజెక్టులోనేటికి నీరు 559 అడుగులకు చేరిందన, వెంటనే నీరు విడుదల చేసేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

## ఆత్మవిశ్వాసమే ఆడపిల్లల ఆయుధం

### ప్రతీ ఆడబిడ్డ ఉన్నత చదువుతో ముందుకెళ్లాలి: సిడిపిఓ శ్రీజ

తుంగతుర్తి, జూలై 17(ప్రజాజ్యోతి): ఆత్మవిశ్వాసమే ఆయుధంగా ఆడబిడ్డలు ముందుకు సాగాలని సిడిపిఓ శ్రీజ విద్యార్థులకు సూచించారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/



కళాశాలలో తెలంగాణ ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు తల్లిదండ్రుల భరోసా అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు ఐసిడిఎస్ సిడిపిఓ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆడపిల్లలకు చదివే ఆధారమని సమాజంలో ప్రతి విద్యార్థిని ఉన్నత చదువులు చదివి వారి కాళ్లపై వారు నిలబడాలని శ్రీజ అన్నారు. విద్య ద్వారానే ఆత్మవిశ్వాసం పెంపుతుందని పేర్కొన్నారు. బాలికల చదువుల కోసం తెలంగాణ ప్రభుత్వం సోషల్ పేరు గురుకులాలతో పాటు విదేశీ విద్య సైతం తోడ్పాటునందిస్తుందని ఇలాంటి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ముందుకు సాగాలని కోరారు. ఒత్తిడిని ఎదుర్కొనే శక్తిని కూడగట్టుకొని వాటిని జయించాలన్నారు. హాలో సరిత ప్రతి జీవితంలో ఒత్తిడి అనివార్యమని దానిని ప్రశాంతంగా ఎదుర్కోవడం మన చేతిలోనే ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నరసయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బాలేంల ఉప్పలయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్ రెడ్డికి నివాళులు

నడిగూడెం ,జూలై 17, ప్రజాజ్యోతి: కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకుడు తిప్పిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి సంతాప సభ



రామాపురంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకట్ రెడ్డి , ఉపాధ్యక్షులు అలవాల రామారావు, గ్రామ శాఖ అధ్యక్షులు రామిరెడ్డి, ఈదా శ్రీనివాస్ రెడ్డి, గంధం వెంకటేశ్వర్లు ( జీ. వి) ఏనుగుల వీరాంజనేయులు, మారిశెట్టి నరసింహారావు, గోవిందరెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, ఏసయ్య, గోవిందు, భారీ వెంకన్న, కుక్కడుపువెంకటేశ్వరరావు, వెంకట్రెడ్డి, కుమారులు తిప్పిరెడ్డి వెంకటరామిరెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటప్ప రెడ్డి, సైదిరెడ్డి, తదితరులు వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొని వెంకటేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేలా చూడాలి

**ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల పై కలెక్టర్ సమీక్ష**

**దామరచర్ల ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక సందర్శించిన కలెక్టర్**

నల్గొండ జులై 17(ప్రజాజ్యోతి ప్రతినిధి): ఇందిరమ్మ ఇండ్ల విషయంలో జిల్లా స్థాయి మొదలుకొని గ్రామ స్థాయి వరకు అధికారులు, సిబ్బంది ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గ్రౌండింగ్ మొదలుకొని ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పూర్తి పారదర్శకత ప్రదర్శించాలని చెప్పారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, దామరచర్ల ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎంపీడీవో, తహసిల్దార్, మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని, ఇండ్లు నిర్మించుకున్న వారికి నిబంధనల మేరకు వివిధ స్థాయిలలో చెల్లింపులు చేయాలని, ఇళ్ల నిర్మాణంలో విమర్శలు, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వవద్దని చెప్పారు. ఇందిరమ్మ





ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు వారి ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలకు లోబడి ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లుల చెల్లింపు జరుగుతుందని, ఈ విషయంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి ,డిసిఓ పత్యా నాయక్, తహసిల్దార్ జావహర్ లాల్, ఎంపీడీవో, గృహ నిర్మాణ ఏ ఏ లు తదితరులు ఉన్నారు.



## సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సంస్కృతిక విభాగ జిల్లా కమిటీ ఎన్నిక

నల్గొండ జులై 17(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లా సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సంస్కృతిక విభాగం జిల్లా కమిటీ పూర్తి కార్యవర్గం నియామకం సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోదూరు పరుశురామ్ గౌడ్, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర సంస్కృతిక విభాగం అధ్యక్షులు గిలకత్తుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి పోలంపల్లి వినయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీకి సభాధ్యక్షులుగా నల్లగొండ జిల్లా సంస్కృతిక విభాగం అధ్యక్షురాలు వంగాల సుమలత గౌడ్ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా నల్గొండ జిల్లా అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్ పాల్గొన్నారు. సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర సంస్కృతిక విభాగం అధ్యక్షులు మాట్లాడుతూ గౌడల హక్కుల కోసం అనునిత్యం కొట్లాడుతూ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం ముందుకు కొనసాగుతుంది సంస్కృతిక విభాగాలు కూడా తోడుగా పోరాటం చేస్తుంది రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సంస్కృతిక విభాగం విస్తృతంగా వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు గిలకత్తుల నాగమణి గౌడ్, మహిళా విభాగం కార్యదర్శి అనంతుల నవ్య శ్రీ గౌడ్, గుండ్రాంపల్లి గ్రామ అధ్యక్షులు బొడిగె అంజయ్య గౌడ్, పాల్గొని, ప్రధాన కార్యదర్శి బొడిగె రవీందర్ గౌడ్, నల్గొండ జిల్లా సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శిగా అంతటి సధానందం గౌడ్, కోశాధికారిగా గంగపురం సాయి, శశాంక్ గౌడ్, కార్యదర్శిగా బొడిగె విజయ్ కుమార్, గౌడ్, ఉపాధ్యక్షురాలుగా సముద్రాల మమత గౌడ్, ఉపాధ్యక్షులు గా అనంతుల నర్సింహా గౌడ్, ప్రచార కార్యదర్శిగా కొయగూర హేమలత గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా బూరుగు గోపికృష్ణ గౌడ్, గోపగోని అశోక్ గౌడ్, అనంతుల సైదులు గౌడ్, కొప్పు లింగయ్య గౌడ్, గుండు బుచ్చయ్య గౌడ్, పుట్ట మారయ్య గౌడ్, కొండ లింగయ్య గౌడ్, గుణగంటి శ్రీరాములు గౌడ్, పెద్ది సుక్కయ్య గౌడ్, నర్సింగ్ అంజయ్య గౌడ్, నర్సింగ్ యాదమ్మ గౌడ్, మాదగోని అంజనేయులు గౌడ్, మాదగోని అచ్చాలు గౌడ్, మాదగోని సతీష్ గౌడ్, కాసాని నాగరాజు గౌడ్, సుంకరి చంద్రశేఖర్, సురుగు కవిత గౌడ్ లను నియమించడం జరిగింది.

## ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిస్కారం పిఆర్టియుటీఎస్ తోనే సాధ్యం

### సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్

నడిగూడెం, జూలై 17, ప్రజాజ్యోతి:



2025-26 సంవత్సరానికి గాను పి ఆర్ టి యు టి ఎస్ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం నడిగూడెం మండలం కేంద్రంలోని లోని బాలికల ఉన్నత పాఠశాలలో నడిగూడెం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోతు నాగేశ్వరరావు, వీసాల కోటయ్య ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పిఆర్టియు అధ్యక్షులు తంగేళ్ళ జితేందర్ రెడ్డి జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్టం లోని ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిస్కారం పి ఆర్ టి యు టీఎస్ తోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సామినేని



శ్రీనివాసరావు , గోదేసి దయాకర్ ,మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఓరుగంటి రవి స్థానిక మండల విద్యాధికారి బి ఉపేంద్ర రావు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీ కరుణ సీనియర్ నాయకులు కొల్లు నాగేశ్వరరావు మరియు మఠంపల్లి మండల అధ్యక్షులు కందరబోయిన లింగారావు జిల్లా రాష్ట్ర బాధ్యులు మండల నాయకులు, సాదు బ్రహ్మానందం పోలూరి శ్రీనివాస్ రెడ్డి బత్తిని గోపి కాసాని నాగేశ్వరావు షేక్ పీర్ సాహెబ్ ఎరగాని వెంకన్న ,రణబోతు నర్సిరెడ్డి , కాంపెల్లి గోపిరెడ్డి , చైతన్య ,మిరాజుద్దీన్ మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 17(ప్రజాజ్యోతి): ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు భాగస్వామ్యం కావాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ తెలిపారు. గురువారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు పిలుపుమేరకు ఆర్యవైశ్య హరిత స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా సూర్యాపేటకు చెందిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ




సంయుక్తకార్యదర్శి, యువ వ్యాపార వేత్త సోమ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా నూతన వ్యవసాయ మార్కెట్ లోని కనకదుర్గ దేవాలయం లో 32 పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చల్లా లక్ష్మీ కాంత్ మాటాడుతూ రోజురోజుకు పర్యావరణము క్షీణించిపోతుందని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మీ ఇంటితో పాటు మీ పరిసర ప్రాంతాల్లో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. పుట్టినరోజులు, పెళ్లిరోజుల సందర్భంగా ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటున అందించాలన్నారు. సోమ ప్రవీణ్ కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కలకోట లక్ష్మయ్య, మిట్టపల్లి రమేష్, బచ్చు పురుషోత్తం ,మంచాల శ్రీనివాస్ కనకదుర్గ దేవాలయం అధ్యక్షులు ఉప్పల సత్యనారాయణ, కమిటీ తూడి విద్యాసాగర్, మిర్యాల కొండల్ రావు, ముప్పరపు బాబురావు, చల్లా సత్య నారాయణ, కందిమల్ల సత్యనారాయణ, కందిబండ సూరయ్య బజ్జూరి శ్రీనివాస్, వంగపల్లి బాలకృష్ణ, విజయలక్ష్మి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## బోర్డులకే పరిమితమైన క్రీడా ప్రాంగణాలు

### నేడు నిరుపయోగంగా మారిన క్రీడా బోర్డులు క్రీడారంగంలో రాణించలేకపోతున్న గ్రామీణ యువత, విద్యార్థులు

నాంపల్లి, జులై ,17(ప్రజా జ్యోతి): మండలంలోని 32 గ్రామపంచాయతీలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, యువకులకు క్రీడా రంగంలో రాణించాలనే సంకల్పంతో గత ప్రభుత్వం లక్షలు వెచ్చించి ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ఒక క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశారు. కానీ క్రీడా ప్రాంగణానికి సరి అయిన స్థలం లేక బోర్డులకి పరిమితమైనట్లు తెలుస్తుంది. విద్యార్థులు క్రీడ ప్రాంగణాలు




వినియోగించుకోలేకపోతున్నారు. గ్రామస్థాయిలో యువత, విద్యార్థులు క్రీడ రంగంలో ఇది శాపంగా మారింది. జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించలేకపోతున్నారు. మండల వ్యాప్తంగా క్రీడ ప్రాంతాలు ఆర్భాటంగా అధికారులు ఏర్పాటు చేసినప్పటికీ యువతకు విద్యార్థులకు ఆడుకునేందుకు అనుకూలంగా లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఒక్కో క్రీడా ప్రాంగణానికి 10 వేల నుంచి 20 వేల వరకు మంజూరైనట్లు నాంపల్లి ఏపీఓ గుంటుక వెంకటేశం తెలిపారు. అన్ని ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణం బోర్డులు ముళ్ళు పొదలలో చేరువలలో, పాఠశాలలో నిండిపోయాయి. నేడు నిరుపయోగంగా మారాయి. గ్రామీణ ప్రాంతంలో ఆట స్థలాలను మెరుగుపరిచి గ్రామీణ ప్రాంతంలో యువత విద్యార్థులను క్రీడరంగంలో ప్రోత్సహించాలని మండల, గ్రామీణ ప్రాంతంలో ప్రజలు, యువత, విద్యార్థులు కోరుతున్నారు.

## సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా బొడిగె సైదులు, ఎండి అక్బర్..

### ఆహ్వానితులుగా జిల్లా యాదయ్య ఎన్నిక

**నల్గొండ, జులై 17(ప్రజాజ్యోతి ప్రతినిధి):** దేవరకొండలో జరిగిన సిపిఐ 23వ జిల్లా మహాసభలో చిట్యాల







మండలానికి చెందిన ముగ్గురికి జిల్లా కమిటీ లో చోటు లభించింది. మండలం లోని గుండ్రా%శీ%పల్లి కి చెందిన గీతా పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే సైదులు, చిట్యాల పట్టణానికి చెందిన మండల కార్యదర్శి ఎండి అక్బర్ లు జిల్లా కౌన్సిల్ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా గుండ్రా%శీ%పల్లి కి చెందిన అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్నుకోవడం జరిగినది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నేతృత్వంలో బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

## విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేందుకు కృషిచేయాలి: జిల్లా కలెక్టర్ తేజాస్ నందలాల్ పవర్

కోదాడ టౌన్,జూలై 17 (ప్రజా జ్యోతి): ఆగస్టు 15 నాటికి జిల్లాలోని అన్ని పాఠశాలల్లోని విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గురువారం కోదాడ పట్టణంలోని జడ్.పి. హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు పదవ తరగతి విద్యార్థుల పఠన నైపుణ్యాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేసి, గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాలను ఈ విద్యా సంవత్సరం నిర్వహించే యాక్షన్ ప్లాన్ ను పరిశీలించారు. బేస్ లైన్ టెస్ట్ ఫలితాలను సమీక్షించి విద్యార్థుల్లో ఇంకా సామర్థ్యాల పెంపుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో 20 లక్షలతో నిర్మించబడుతున్న ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్ పనుల పురోగతిని, నూతనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. బాలికలకు ప్రత్యేకంగా టాయిలెట్ల నిర్మాణానికి 7 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ వాటి నిర్మాణానికి ఆదేశించారు. అలాగే బాలుర టాయిలెట్స్ నిర్మాణానికి, పాఠశాలలో అసంపూర్తిగా నిర్మించబడి ఉన్న తరగతి గదులను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవడానికి ఇంజనీరింగ్ శాఖ వారికి పలు సూచనలు చేశారు. ప్రత్యేకంగా బడి తోటను పరిశీలించి దాని అభివృద్ధి గురించి పలు సూచనలు చేస్తూ పాఠశాలలో పెద్ద ఎత్తున మొక్కలను నాటి సంరక్షించాలని అందుకు గాను మున్సిపల్ శాఖ సహకారాన్ని తీసుకోవాలని సూచించారుఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, మండల విద్యాధికారి సలీం షరీఫ్, ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు మార్కండేయ, ఉపాధ్యాయులు జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.





## బిసి సంక్షేమ సంఘం కొరకు పాటుపడతా

డోంగ్లి శ్రీనివాస్







**బాన్సువాడ ఆర్ సి జూలై 17( ప్రజా జ్యోతి)** తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా డోంగ్లి శ్రీనివాస్ ని నియమిస్తూ తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డోంగ్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీసీల తోడ్పాటు కొరకు ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ పదవికి తగిన న్యాయం చేసి క్రమశిక్షణ భావనతో ఉంటు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కార్యక్రమాలను, బీసీల సమస్యల పైన బీసీల హక్కుల కోసం పోరాడుతానని తెలిపారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్ ఓ బి సి జాతీయ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు నరిగె ప్రవీణ్ కుమార్ పటేల్, తెలంగాణ బీసీ మహిళా రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రజిత పటేల్, రాష్ట్ర అధ్యక్షులు పేదల రిజర్వేషన్ పోరాట సమితి గిరగాని బిక్షపతి గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం పెంట అజయ్ పటేల్, ముషీరాబాద్ నియోజక వర్గం అధ్యక్షులు చామల లవ కుమార్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్ బాబు, రాష్ట్ర కార్యదర్శి ఎర్రం సంజీవ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి: పోచారం





**బాన్సువాడ ఆర్ సి జూలై 17 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారం బాన్సువాడ మాతా శిశు ఆసుపత్రిని సందర్శించారు. రోగులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాతా శిశు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. స్థానిక నాయకులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ అందుబాటులో ఉండాలని, ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్ల ఆగడాలు ఎక్కువయ్యాయని అన్నారు. రక్త పరీక్షల కోసం జిల్లా కేంద్రానికి పంపించాల్సి వస్తుందని ఎమ్మెల్యేకు వివరించారు. శానిటేషన్ నిర్వహణ సరిగా లేదని సూపర్వైజర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూపరిండెంట్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజమ్మ తండాలో ప్రత్యేక వైద్య శిబిరం: డాక్టర్ సురేష్





**రామారెడ్డి జూలై 17 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి ప్రభుత్వ దావఖన పరిధిలో గల రాజమ్మ తండాలో ప్రత్యేక వైద్య శిభిరం రాజమ్మ తండా లో హెల్త్ క్యాంప్ నిర్వహించండం జరిగింది. జ్వరం ఉన్న వారికి బ్లడ్ శాంపిల్స్ సేకరించి పరీక్ష నిమిత్తము టి హబ్ కామారెడ్డి కి పంపడం జరిగింది. ఎంపీడీవో తో కలసి విలేజ్ శానిటేషన్ పరిశీలించడం జరిగింది. నీళ్లు ఆగిన ప్రాంతాలను గుర్తించి తొలగించారు. దోమల నిల్వ ఉండకుండా స్ప్రే కొట్టించాలి అని గ్రామపంచాయతీ సెక్రెటరీ క్రాంతికుమార్‌కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్ డా.సురేష్, సెక్రటరీ క్రాంతికుమార్, ఎఎన్ఎమ్ లింభమ్మ, ఆశలు వనిత,మంజుల,ప్రమీల, తండా ప్రజలు పాల్గొన్నారు.

## కలకలం.. చిరుత సంచారం..





**బోధన్ జూలై 17 (ప్రజాజ్యోతి)** చిరుత పులి సంచారం మరోసారి కలకలం రేపింది.నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట్ శివారులో నిన్నరాత్రి చిరుతపులి మేకల మంద పై దాడి చేసి మేకను ఎత్తుకెళ్లింది.గ్రామానికి చెందిన వెల్మల సందీప్ పశువుల పాకలోని మేకల మంద నుండి ఒక మేకను చిరుత పులి ఎత్తుకెళ్లింది.ఈ సంఘటన సీసీ కెమెరాల్లో రికార్డయింది.ఇట్టి విషయం పై అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని చిరుత పులి ఆనవాళ్లను పరిశీలించారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పటికీ అటవీశాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు.దీంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చిరుతను బంధించి ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించాలని కోరుతున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి: ఎమ్మెల్సీ కవిత



**బోధన్ జూలై 17 (ప్రజాజ్యోతి)** ఎడపల్లి మండల బి ఆర్ఎస్ నాయకులు గురువారం ఎమ్మెల్సీ కవితను హైదరాబాదులోని ఆమె నివాస గృహంలో కలిసి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు నాయకులు ఒకే తాటిపై నిలిచి మండలంలోని 17 గ్రామాల సర్పంచులు 11 స్థానాల ఎంపిటిసిలు ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవడానికి శక్తివంచన లేకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కే శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్ నాయకులు సురేష్ ముత్తెన్న తదితరులు ఉన్నారు.

## దోమల నివారణకు గడ్డి మందు పిచికారి



**కమ్మర్ పల్లి జూలై 17, ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో గురువారం రోజున గ్రామ కార్యదర్శి ఆదేశాలు మేరకు దోమల నివారణకు గడ్డి మందు ను పిచికారి చేస్తున్నట్లు సచివాలయం సిబ్బంది రామాంజ్జి తెలిపారు. గ్రామం లోని ప్రధాన కూడలి తో పాటు, దోమలు వుండే ప్రదేశాల లో చేస్తున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యేలను కలిసిన బంజారా ముఖ్య నాయకులు



**మాక్లూర్ జులై 17 (ప్రజాజ్యోతి)** ఇందూరు పట్టణంలోని పాంగ్ర లో నిర్మించబోతున్న జిల్లా బంజారా భవన నిర్మాణ పూజ కార్యక్రమానికి రావాలని అంకాపూర్ తన నివాసంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,ని బంజారా ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ జిల్లా అధ్యక్షులు రమావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పూలమాలలు, పుష్పగుచ్చాలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బంజారా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీహరి ,జిల్లా ప్రధాన కార్యదర్శి పిర్సింగ్,మాక్లూర్ మాజీ జడ్పీటీసీ లత పిర్సింగ్, సురేష్ నాయక్, రాథోడ్ రాజశేఖర్, రమేష్,మాక్లూర్ బంజారా నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులు, మీ-సేవా కేంద్రాలను తనిఖీ చేయండి

### – అధికారులను ఆదేశించిన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి జూలై 17** జిల్లాలోని అన్ని రేషన్ షాపులు, మీ-సేవా కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ గురువారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా వివిధ అంశాలపై తహసిల్దార్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో లోటుపాట్లకు తావులేకుండా ఉండేందుకు గాను క్షేత్రస్థాయిలో చౌక ధరల దుకాణాలను సందర్శించి, వాటి పనితీరును పరిశీలించాలని సూచించారు. అన్ని రేషన్ షాపులలో పక్కాగా నిబంధనలు అమలయ్యేలా, సక్రమంగా నిర్వహణ జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మీ-సేవా కేంద్రాలలో దరఖాస్తుదారుల నుండి నిర్ణీత రుసుము మాత్రమే వసూలు చేయాల్సి ఉంటుందని, అధిక డబ్బులు వసూలు చేసే కేంద్రాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారుల నుండి ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ ఎక్కడ కూడా ఫిర్యాదులు రాకూడదని అన్నారు. కాగా, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. క్షేత్రస్థాయి విచారణ నిర్వహిస్తూ, పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తులను పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 14వ తేదీ లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సూచించారు. భూభారతి దరఖాస్తుల పురోగతిని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఆర్డీఓలు ప్రతిరోజూ పర్యవేక్షిస్తారని, తాను కూడా క్రమం తప్పకుండా సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. భూభారతి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినందున, దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు, కొత్త సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను వెంటదివెంట పరిశీలన జరపాలన్నారు. అనర్హులకు రేషన్ కార్డులు మంజూరు కాకుండా పక్కాగా వెరిఫికేషన్ చేయాలని సూచించారు. రేషన్ కార్డుల జాబితాలో ఎవరైనా అనర్హులు ఉన్నట్లు గుర్తిస్తే, వారి కార్డులను రద్దు చేయాలని అన్నారు. అయితే అర్హులైన ఏ ఒక్కరి కార్డు కూడా రద్దు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తహసిల్దార్లు స్వయంగా పరిశీలన జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు చేసుకుంటున్న లబ్దిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా జరిగేలా చొరవ చూపాలన్నారు. ఎక్కడ కూడా ఇందిరమ్మ ఇళ్ళకు సేకరించే ఇసుకకు డబ్బులు వసూలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. అదే సమయంలో ఇందిరమ్మ ఇళ్ళ పేరిట ఇసుక పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులపై ఇసుక చార్జీల రూపంలో అదనపు భారం పడకుండా చూడాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన రెండు పడక గదుల ఇళ్ళను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన వారికి కేటాయించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, హౌసింగ్ శాఖ అధికారి నివర్తి, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మండల నూతన ముదిరాజ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### – పాల్గొన్న కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డాక్టర్ బట్టు విట్టల్



**ఎల్లారెడ్డి జూలై- 17(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండల నూతన ముదిరాజ్ పాలకవర్గం కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డాక్టర్ బట్టు విట్టల్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని బాలగౌడ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మండల ముదిరాజ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జనాభాలో అత్యధిక శాతం ముదిరాజులు ఉన్నప్పటికీ వారికి రాజకీయ పరంగా, విద్యా, ఉద్యోగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుంద న్నారు. వారి జనాభాకు సరిపడా అవకాశాలు రాక అణిచివేతకు గురవుతున్నారు అన్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారిన ముదిరాజుల తలరాతలు మారడం లేదని, ముదిరాజుల కేవలం ఆయా రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకుగా మారారని గుర్తు చేశారు. రాజకీయ పార్టీలకు ముదిరాజులు ఓటు బ్యాంకుగా మారకూడదని, నాయకత్వ లక్షణాలను పెంచుకొని ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉండి ప్రజాప్రతినిధులుగా ఎదగాలన్నారు. ఇకనైనా ముదిరాజులు చైతన్యవంతమై రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పోటీ చేసి గెలుపొంది సత్తా చాటాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జెడ్పిటిసిలుగా ముదిరాజు లు గెలుపొందేందుకు కులస్తులందరూ సహకరించాలని ఆయన అన్నారు. కులస్తుల మధ్య ఏవైనా మనస్పర్ధలు, గొడవలు ఉంటే సామరస్యంగా కూర్చుని పరిష్కరించుకోవాలని, అంతే తప్ప కక్షలు పెంచుకొని కొరికి ఒకరు సహకరించుకోకుండా ఇతరులకు రాజకీయ అవకాశాలు కల్పించకూడ దన్నారు. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి సంఘాలు లేని గ్రామాల్లో నూతన సంఘాలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటానన్నారు. అంతకు ముందు స్థానిక ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ... ముదిరాజులలో ఐక్యత లోపించిందని ఇకనైనా ప్రతి ఒక్కరూ ఆలోచించుకొని ఐక్యమత్యంగా ఉండి చట్టప్రకారం, రాజ్యాంగం ప్రకారం మనకు రావాల్సిన వాటాలను, హక్కులను సాధించుకుందాం అన్నారు. ప్రతి ఒక్కరూ సంయమనంతో ఆలోచించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ముదిరాజు వ్యక్తులకు మద్దతు తెలిపి అధిక సంఖ్యలో వారు గెలిచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇతర కులస్తులకు కాకుండా ముదిరాజులకు మాత్రమే ఓటు వేసుకుంటే ఎందరో ప్రజా ప్రతినిధులు పెరుగుతారని, తద్వారా ముదిరాజుల నాయకత్వం మెరుగుపడుతుంద న్నారు. ఏవైనా మనస్పర్థలు ఉంటే కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. అంతిమంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తులు ఎక్కువ సంఖ్యలో గెలిచేలా చూడాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బట్టు విట్టల్ ముదిరాజ్ నూతన మండల, యువజన కమిటీల కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఎల్లారెడ్డి మండల ముదిరాజ్ విభాగాల నూతన కార్యవర్గాలు ముదిరాజ్ సంఘం ఎల్లారెడ్డి మండల గౌరవాధ్యక్షులుగా కుడుముల సత్యనారాయణ, అధ్యక్షులుగా కొండంగారి రాములు, కార్యనిర్వాహక అధ్యక్షులు దుద్దుల సాయిరాం, ఉపాధ్యక్షులు నీల సిద్ధిరాములు, జక్కుల అశోక్, బాలయ్య, ఒట్లం భాస్కర్, బోనగిరి ఎల్లయ్యలు, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్, కార్యదర్శులుగా కాశీరామ్, లక్ష్మయ్య, చంద్రబాబు, దత్తు, రవీందర్, కాశిరాం, కోశాధికారి మరి సూర్య ప్రకాష్, కార్యవర్గ సభ్యులుగా కేబీ రాజు, పాండు, గంగాధర్, సాయిబాబా, వెంగల్ రాములు లను ఎన్నుకున్నారు. యువజన కమిటీ అధ్యక్షులుగా కిరణ్ తేజ, ఉపాధ్యక్షులు జనముల పోచయ్య, బద్ధుల రాములు, నీల రవి, క్యాస రమేష్, ప్రధాన కార్యదర్శి కంచుమల్లె మహేందర్, ఉప కార్యదర్శిలు చింతల రమేష్, పెద్ద బోయిన విటల్, అంజయ్య, తలారి సాయిలు, నాగరాజు, లచ్చయ్య ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ సొసైటీ చైర్మన్లు ఏగుల నర్సింలు, బోన్ల సాయిలు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి బాలకిషన్, స్థానిక సొసైటీ సీఈఓ విశ్వనాథం, డైరెక్టర్ మర్రి సూర్యప్రకాష్, ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు సాయిరాం, బాలయ్య, ఎల్లయ్య, రవీందర్, లక్ష్మయ్య, కాశీరాం, సంగమేశ్వర్, ఎంపీటీసీ సంతోష్ కుమార్, ఉప సర్పంచ్లు శ్రీకాంత్, యాదయ్య, గంగాధర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వెలుట్ల సంతోష్ కుమార్, నీల రవి, ఒట్లం భాస్కర్, ఆయా గ్రామాల ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐదు బంగారు పతకాలు సాధించడం కామారెడ్డి జిల్లాకే గర్వ కారణం

### – వి విశ్వనాథం సెక్రటరీ కర్షక్ బి ఎడ్ కళాశాల




**కామారెడ్డి ప్రతినిధి జూలై 17. ప్రజాజ్యోతి** తెలంగాణ విశ్వవిద్యాలయంలో బుధవారం రోజున నిర్వహించిన రెండవ స్నాతకోత్సవంలో కామారెడ్డి కర్షక్ బి.ఎడ్ కళాశాల విద్యార్థులకు వరుసగా ఐదు విద్యా సంవత్సరాలకు గాను 2017,2018,2019,2020,2021, బి.ఎడ్ విభాగంలో టాపర్లు గా నిలిచి బంగారు పథకాలు సాధించడం జరిగింది,రాష్ట్ర చరిత్రలోనే ఏ యూనివర్సిటీలో కూడా ఐదు సంవత్సరాలు వరుసగా ఒకే కళాశాలకు ఇప్పటివరకు బంగారు పథకాలు రాలేదని,ఆ ఘనతను సాధించిన ఏకైక కళాశాలగా కర్షక్ బి.ఎడ్ కళాశాల నిలిచిందని అన్నారు.వీరికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బంగారు పథకాలను అందజేయడం జరిగింది,దీనిని పురస్కరించుకొని నేడు కళాశాలలో బంగారు పతక విజేతలను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ వి.విశ్వనాథం మాట్లాడుతూ బి.ఎడ్ విభాగంలో విశ్వవిద్యాలయ పరిధిలో అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా వరుస సంవత్సరాలలో బంగారు పథకాలను సాధించడం జిల్లాకే గర్వకారణమని అన్నారు.సమాజానికి ఉపాధ్యాయుడు వెన్నుముక లాంటి వాడని అటువంటి ఉపాధ్యాయుడిని తయారు చేసే విద్య కళాశాలలు అత్యంత విలువైనవని అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవంలో కూడా కర్షక్ బి.ఎడ్ విద్యార్థినికే బంగారు పతకం రావడం జరిగిందని అన్నారు,ఈ సందర్భంగా ఆయన బంగారు పథకాలను సాధించిన ఐదుగురు విద్యార్థులను కళాశాల యాజమాన్యంతో కలిసి ఘనంగా సన్మానించారు,బంగారు పథకాలు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ మా విజయం వెనుక కళాశాల అధ్యాపకులు,తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిదని నిష్కలంకమైన ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేస్తూ,ఉత్తమ పౌరులను తయారు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం పుండరీకా చారి,వీరయ్య, లక్ష్మయ్య, ప్రతాప్ రెడ్డి,జనార్దన్ రెడ్డి,పెంటయ్య, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.కె.రషీద్ అధ్యాపక బృందం కిషన్, డాక్టర్ బాలు, భీమాగౌడ్, మమత, తయ్యబ, బాబురావు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## డిఎంహెచ్ఓ ఉత్తర్వులు సైతం
# పట్టించుకోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్

- మండల వైద్యాధికారిని సైతం పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావునిస్తుంది
- డీఎంహెచ్వో నర్సింగ్ హోమ్‌ని రద్దు చేసిన విషయాన్ని పలు పత్రికలు ప్రచురించకపోవడం శోషనీయం
- మండల కేంద్రంలో గల ప్రాథమిక చికిత్స కేంద్రాలలో సౌకర్యాలపై ఔషధాల విక్రయాలపై సరైన నియంత్రణ లేకపోవడం బాధాకరం




**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 17** రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతికి అభివృద్ధికి పెద్ద పీఠం వేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ విద్య,వైద్య రంగానికి ప్రాముఖ్యతనిస్తున్న తరుణంలో శివ్వంపేట మండల కేంద్రంలో కొన్ని ప్రైవేట్ ప్రాథమిక చికిత్స కేంద్రాలు వైద్యాన్ని లాభాలు తెచ్చిపెట్టే వృత్తిగా మార్చారు,తమ లాభం కోసం పేదవాడి ప్రాణాన్ని పణంగా పెట్టిన పట్టించుకోని మండల వైద్యాధికారినీ,శివ్వంపేట మండలం గూడూరు గ్రామానికి చెందిన బోయిని బిక్షపతి గత జనవరి 2వ తేదీన స్థానిక ప్రైవేట్ దవాఖాన శ్రీ సాయి నర్సింగ్ హోమ్ కి అనారోగ్యంతో వెళ్ళగా అతని అడ్మిట్ చేసుకున్న శ్రీ సాయి నర్సింగ్ హోమ్ సిబ్బంది అందించిన మందులు,వైద్యం,వికటించి జనవరి 4వ తేదీన బిక్షపతి మరణించడం జరిగింది, బిక్షపతి కుటుంబ సభ్యులు శ్రీ సాయి నర్సింగ్ హోమ్ ఎదుట ధర్నా నిర్వహించగా ఉప వైద్యాధికారి శ్రీ సాయి నర్సింగ్ హోమ్ ని సందర్శించి తాత్కాలికంగా మూసి వేయడం జరిగింది,ఆసుపత్రి నిర్వాకంపై బాధితులు కోర్టును ఆశ్రయించగా,కోర్టు సూచన మేరకు క్లినికల్ ఎస్టాబ్లేష్ మెంట్ యాక్ట్ 2010 రూమ్స్ (ఆర్ అండ్ ఆర్) ప్రకారం శివ్వంపేట మండల కేంద్రంలో గల శ్రీ సాయి నర్సింగ్ హోమ్ రిజిస్ట్రేషన్ ను రద్దు చేస్తూ జిల్లా వైద్యాధికారి ఉత్తర్వులను జారీ చేయడంమే కాకుండా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను స్థానిక వైద్యాధికారికి అందజేసినట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు,అయినా శ్రీ సాయి నర్సింగ్ యధావిధిగా నడవడంపై స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, నర్సింగ్ హోమ్ రద్దు అయినట్టు డిఎంహెచ్వో ఉత్తర్వులు జారీ చేసిన,స్థానిక మండల పి హెచ్ సి వైద్యాధికారిని సాయి సౌమ్య మౌనం పట్ల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు,జిల్లా వైద్యాధికారి ఉత్తర్వులను బేఖాత చేయడం పలు అనుమానాలకు తావిస్తుంది,శ్రీ నర్సింగ్ హోమ్ నిర్వాహకులు కొంతమంది పత్రిక విలేకరులను తమ ఆర్థిక బలంతో మభ్యపెట్టడం,డి ఎం హెచ్ ఓ జారీ చేసిన ఉత్తర్వులను కొన్ని ప్రముఖ పత్రికలు ప్రచురించకపోవడం,శ్రీ నర్సింగ్ యధావిధిగా నడుస్తున్న మండల వైద్యాధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు పలు రకాల అనుమానం వ్యక్తం చేస్తున్నారు,ఇప్పటికైనా మండల వైద్యాధికారులు మేల్కొని శ్రీ నర్సింగ్ హోమ్ పై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అభిప్రాయం చేశారు,

# మెదక్‌లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్)

- సందడి చేసిన సినీనటి అందాల బేబీ వైష్ణవి చైతన్య
- చందన బ్రదర్స్‌కు అండగా ఉంటాం -హాజరైన మైనంపల్లి హన్మంత్ రావ్






**మెదక్ ప్రతినిధి ( ప్రజాజ్యోతి )** జిల్లా కేంద్రంలో మెదక్ ప్రజలు ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న సిబియస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్) ప్రారంభోత్సవం జన సందోహంతో ఘణంగా జరిగింది. ప్రముఖ సినీనటి కుమారి వైష్ణవిచైతన్య గురువారం ప్రారంభించారు. అందరికి అందుబాటులో సరసమైన ధరలలో వన్ స్టాప్ మాల్ సిబియస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్) మెదక్ లో ప్రారంభించబడం ఎంతో సంతోషదాయకమని సినినటి వైష్ణవి చైతన్య అన్నారు. షోరూం మేనేజింగ్ డైరెక్టరు జానా సురేష్ మాట్లాడుతూ 40 సంవత్సరాల అనుబంధ సంస్థ తెలుగు రాష్ట్రాలలో ప్రారంభించిన ప్రతి చోటా అతి తక్కువ కాలంలోనే అక్కడి ప్రజల మన్ననలతో నెం.1 షోరూంగా నిలుస్తుండడం తమకు ఎంతో ఉత్సాహాన్ని, మరిన్ని ప్రదేశాలలో ప్రారంభించాలనే ప్రోత్సాహాన్ని అందిస్తుందని, మెదక్ విషయంలో నైతే షోరూం తీర్చిదిద్దడంలో గాని, ఇక్కడి ప్రజల అభిరుచికి సరిపడే వస్త్రాలు ఎంపిక చేయడంలో గాని ప్రత్యేక శ్రద్ధ పెట్టడంవలన ఇక్కడి కస్టమర్ల అభిమానాన్ని మరింత వేగంగా పొందుతామనడంలో తమకు అపారమైన నమ్మకంముందని దీమా వ్యక్తం చేశారు. అన్ని ఆదాయ వర్గాలకూ అందుబాటు ధరలలో నాణ్యమైన సంప్రదాయ వస్త్రాలనూ అలానే మోడ్రన్ ఫ్యాషన్లనందించడంలో మరింత ముందుటామని అదే తమ విజయరహస్యమని తెలియజేసారు. ప్రారంభోత్సవ మరియు ఆషాడం, శ్రావణ మాసం వేడుకల సందర్భంగా అన్ని రకాల వస్త్రాలపై తగ్గింపు ధరలతో మా కస్టమర్స్ కి అందుస్తున్నామని అన్నారు. ప్రముఖ సినీనటి కుమారి వైష్ణవిచైతన్య మాట్లాడుతూ తాము సిబియస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్) ప్రారంభోత్సవంలో భాగం కావడం ఎంతో సంతోషకరమని, ఎందుకంటే మెదక్ లో ప్రతి చిన్న అవసరానికి, అది ఇంట్లో ఏ ఫంక్షన్లకైనా, షూటింగ్ కాస్ట్యూంలకైనా తాము మొదటిగా వెళ్ళేది సిబియస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్) కేనని, ఇక్కడ లభించే డిజైన్లు - వెరైటీలూ వేరెక్కడా లభించవని, అందుకే ఇది హైదరాబాదీల ఫేవరిట్ షోరూంగా మారిందని అన్నారు. ఇక మొదటిగా తామే షాపింగ్ చేయాలని వచ్చిన కస్టమర్ల ఆనందానికైతే హద్దేలేకుండా పోయింది.ముఖ్యంగా స్త్రీల సంతోషం పట్టనలవి కాకుండా ఉంది. ప్రారంభోత్సవ ఆఫర్లతో అతి తక్కువ ధరలతో ఉన్న చీరలను చూసి మురిసిపోతూ షాపింగ్ బుట్టలలో చీరలను నింపేయడం ప్రతి ఫ్లోర్లోనూ కనిపించింది.

**చందన బ్రదర్స్‌కు అండగా ఉంటాం మైనం పల్లి హన్మంత్ రావు**

ఆంధ్ర తెలంగాణ కుల మత బేధాలు లేకుండా మెదక్ లో వెలసిన చందన బ్రదర్స్ కు అండగా ఉండి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు యజమాని రామారావు సురేష్ లకు భరోసా ఇచ్చారు . తన కుమారుని ఎమ్మెల్యేగా రాజకీయ అరంగేట్రం చేసిన మెదక్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ తన కుమారునికి అందించిన ఆశీస్సులు అలాగే చందన బ్రదర్స్ కూడా వారి సహకారాన్ని అందిస్తారని స్పష్టం చేశారు.

# నూతన డిప్యూటీ తహసిల్దార్‌కు సన్మానం

- బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూలై 17** వెల్దుర్తి మండల నాయబ్ తాసిల్దారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన టి శ్రీనివాసును గురువారం తహసిల్దార్ కార్యాలయంలో వెల్దుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని డిప్యూటీ తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ప్రసాద్ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# వైదిక పాఠశాలల అభివృద్ధే మా లక్ష్యం

- మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి
- శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు సన్మానం - ఆరేళ్ల శిక్షణ అనంతరం ఘన సన్మానం




**జహీరాబాద్, జూలై 16( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ మండలంలో ఝరాసంగం, హిందూ దేవాలయాల పరిరక్షణతో పాటు ధార్మిక సేవలు, వైదిక విద్యా అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు బర్దిపూర్ శ్రీ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి, మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ వెల్లడించారు. అన్ని వర్గాల వారికి వేద విద్య అందించాలన్న లక్ష్యంతో ఆశ్రమ పరిధిలో వైదిక పాఠశాలలను విస్తరిస్తున్నా మని పేర్కొన్నారు. గురువారం ఆశ్రమంలో గత ఆరు సంవత్సరాలుగా వేద శిక్షణ పొందిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే ఈ ఏడాది నూతనంగా చేరిన 40 మంది విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం మాట్లాడుతూ, వేద విద్య అనేది సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. యువతలో ధార్మిక చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమన్నారు. కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందినిగిరి మాత, ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్, కోట శ్రీనివాస్, బి.కృష్ణ, నాగన్న పాటిల్, ఓంకార్, బసవరాజ్ పాటిల్, ఎల్లన్న, వైదిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్‌కు
# 25 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చెయ్యాలి

- యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పట్లోళ్ళ నాగిరెడ్డి



**జహీరాబాద్, జూలై 17( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలోని అల్గోల్ రోడ్డు కూడలిలోని స్థానిక కార్యాలయంలో గురువారం రోజున యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ అధ్యక్షత అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ. నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్న యూత్ కాంగ్రెస్ కు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో 25 శాతం రిజర్వేషన్ కల్పించేలా అధిస్థానం కృషి చెయ్యాలని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి. నాగిరెడ్డి అన్నారు. యువతకు యూత్ కాంగ్రెస్ బలమైన మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సమస్యలపై పోరాడే ధైర్యం, సమాజాని కి సేవ చేయాలనే తపన యూత్ కాంగ్రెస్ లోని ప్రతి కార్యకర్తకు ఉండాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంలో యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ పాత్ర మరువలేనిదని చెప్పారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలపై గత పది సంవత్సరాలుగా యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నిర్వహించిన పోరాటాల స్పూర్తితో నేడు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో తీసు కెళ్లేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతికను అందిపుచ్చుకోని ప్రభుత్వం చేపడుతున్న మంచిపనులను సామాజీక మాధ్యమాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. స్థానిక సంస్థల్లో ప్రతి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించేలా యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. యువజన కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన సమయంలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ, జిల్లా ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జహీరాబాద్ అసెంబ్లీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడు విష్ణు, జహీరాబాద్ నియోజకవర్గ అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్, సుభాష్ యాదవ్, సునీల్, రాఘవేంద్ర ముదిరాజ్, సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు నల్లా. ప్రతాప్ రెడ్డి, రాజు నాయక్, నందకిశోర్, మాణిక్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన
# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



**గజ్వేల్ ప్రజాజ్యోతి జూలై 17:** ఈరోజు గజ్వేల్ మండలంలోని రిమ్మనగూడా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ ప్రెసిడెంట్ పెనుకుల తిరుపతి అమ్మ గారు పెనుకుల చంద్రమ్మ ఈరోజు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మృతురాలు చంద్రమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది..వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట మాజీ %ఖుఎఎ% డైరెక్టర్ బొల్లారం ఎల్లయ్య , మండల ప్రధాన కార్యదర్శి పాల రమేష్ గౌడ్ గ్రామ మాజీ నాచారం టెంపుల్ డైరెక్టర్ బీమాప్ప , నాయకులు బాలరాజు గౌడ్, బాచిన మురళి , దశరథ, బాబు గౌడ్, జూపల్లి నర్సింలు, ఎల్ల, అనిల్, తలారి సత్తయ్య రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# రామకోటి రామరాజు కృషి, పట్టుదల గొప్పది

- గజ్వేల్ సిఐ సైదా
- భద్రాచల కళ్యానానికి గోటి తలంబ్రాలు అందించాము
- ఇప్పుడు ముత్యాల తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టం

**గజ్వేల్ జూలై 17 ప్రజా జ్యోతి** భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాల పవిత్రత, వాటి విశిష్టత తెలియజేసి గజ్వేల్ సి.ఐ సైదా గారికి గురువారం నాడు అందజేశారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గారు. అనంతరం సి.ఐ సైదా గారు అక్కడ ఉన్న పోలీస్ డిపార్ట్మెంట్ వారందరికీ తలంబ్రాల ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సి.ఐ సైదా గారు మాట్లాడుతూ రామకోటి రామరాజు గారు మా పోలీస్ డిపార్ట్మెంట్ అందరి చేతుల మీదుగా గోటితో ఓడ్లను ఒలిపించి భద్రాచల కల్యానానికి అందించడం మా అదృష్టం అన్నారు. అలాగే కళ్యాన అనంతరం తలంబ్రాలు తీసుకొచ్చి ఇవ్వడం రామకోటి రామరాజు రామభక్తి అమోఘం అన్నారు. ప్రతి వ్యక్తితో రామనామాన్ని లిఖింపజెపించడం అనేది అందరికీ సాధ్యం కాదన్నారు. రామకోటి రామరాజుకే సాధ్యమైందన్నారు.

# ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

- సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి కవిత దేవి

**జహీరాబాద్, జూలై 17( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు చట్టాల పై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి నిర్వహించి విద్యార్థులకు సాధారణ అంశాలపై అవగాహన కల్పించారు. న్యాయ మూర్తి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమ శిక్షణతో, పెద్దలను గౌరవిస్తూ, చక్కగా చదువు కోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండ డానికి, ఒకవేళ సమస్యలు ఎదురైతే వాటిని అధిగ మించడానికి చట్టాలు తొడ్పాడు తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయ సేవా సహాయంపై విద్యార్థులకు తెలియ జేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియ జెప్పాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయం ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ కన్నా బుజ్జమ్మ, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# అధికారులు నిబద్దతతో పనిచేయాలి

సమీక్షాలో ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట్ స్వామి ఆదేశం



**మెదక్ (ప్రజాజ్యోతి) 17 జూలై :** ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో నిబద్ధతతో పనిచేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్,ఎంపీ రఘునందన్ రావు, అదనపు కలెక్టర్ నగేష్, గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఇతర జిల్లా అధికారులతో కలిసి శాఖల వారీగా అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్షించారు. ముందుగా విద్యా వైద్యం, వ్యవసాయం, ఉద్యానవనం, సంక్షేమం, పరిశ్రమలు, ఇందిరమ్మ ఇండ్లు, వివిధ శాఖల ప్రగతి పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యతని ఇస్తుందన్నారు.

మెదక్ జిల్లాలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో విద్యా, వైద్యంతో పాటు సంక్షేమం ప్రగతి పథంలో ముందుకు పోతున్నాయి అన్నారు, ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మెదక్ జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారులు సమిష్టి కృషి ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందాలి

- ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య



**రాయపోల్ జూలై 17 ప్రజా జ్యోతి :**దౌల్తాబాద్ వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. గురువారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో మామ కిచెన్ రెస్టారెంట్ ను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాలకు పల్లెలు సమానంగా వ్యాపారాలు అభివృద్ధి చెందినప్పుడే గ్రామాల యువత అధికంగా ఎదుగుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గంగాధర్ గౌడ్, రాజు గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రహీముద్దీన్, తాజా మాజీ జడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్, నాయకులు పూజిత వెంకటరెడ్డి, మోహన్ రావు, శివరాజ్, ఖలీలుద్దీన్, స్వామి తదితరులు పాల్గొన్నారు..

## బోనాలు తెలంగాణ సంస్కృతిక వైభవ ప్రతీక

- అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, జులై 17 (ప్రజాజ్యోతి) :** ఆషాడమాస బోనాల ఉత్సవాలు పురస్క రించుకొని మూసాపేట్‌లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ, పోచమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానం కమిటీల ఆహ్వానం మేరకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, ఆలయ చైర్మన్ ఆర్కె ఎల్లేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామా దేవతలకు బోనాలు సమర్పించడం దేశంలోనే మనదైన ప్రత్యేకత అని అన్నారు. బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందడం వందల ఏండ్ల నుండి వస్తున్న సంస్కృతిక సంప్రదాయ పరంపర భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని అన్నారు. అమ్మవారి చల్లని దీవెనలతో రాష్టంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరనన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, గాజుల మహేష్ గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు జోజోమ్మ, ఐఎన్ టియూసి అధ్యక్షులు నరసింహ యాదవ్, తూము మనోజ్, తూము శైలేష్, రాము, టీంకు, తోట రాజు, సప్పిడి భాస్కర్, మల్లేష్ యాదవ్, సప్పిడి వినీత్, కర్రెమ్మ, సప్పిడి జగన్, వినోద్, సంతోష్, అఖిలేష్, శ్రీను, ఆలయకమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్ సేఫ్టీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు





**కూకట్ పల్లి, జులై 17 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ మెయిన్ రోడ్ లో రోడ్ సేఫ్టీ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్లపై గుంతలను పూడ్చే పనులను హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రోడ్ సేఫ్టీ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్లపై గుంతలను పూడ్చే పనులు చురుకుగా జరుగుతున్నాయి అని, వాహనదారుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసేందుకు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని ముఖ్య ప్రదేశాలలో గుంతలు పూడ్చడం, క్యాచ్‌పిట్‌లను రిపేర్ చేయడం, సెంట్రల్ మీడియన్‌లకు చిన్న మరమ్మతులు చేయడం వంటి పనులను వేగవంతం చేస్తున్నామని అన్నారు. ఈ పనులను ఒక వారం రోజులలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, తద్వారా రోడ్లు వాహనదారులకు సురక్షితంగా సౌకర్యవంతంగా మారతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషిస్తూ, స్థానిక ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్న. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం సహకారంతో, నాణ్యమైన పదార్థాలతో గుంతలను పూడ్చడం జరుగుతోందని, తద్వారా రోడ్లు దీర్ఘకాలం పాటు మన్నికగా ఉంటాయి అలానే ప్రజలు తమ ప్రాంతంలోని రోడ్ల సమస్యలను జిహెచ్ఎంసి హెల్ప్‌లైన్ నంబర్ 155304 లేదా "మై జిహెచ్ఎంసి" యాప్ ద్వారా నమోదు చేయవచ్చు. ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు కావడానికి ప్రజల సహకారం కూడా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, దేవి సిబ్బంది, డివిజన్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నాగార్జున కాలనీలో రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**కూకట్ పల్లి, జులై 17 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలో గల నాగార్జున కాలనీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ. 17 లక్షల వ్యయంతో నాగార్జున కాలనీలో రోడ్డు పనులను స్థానికుల స్థానిక ప్రజలతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ నాగార్జున కాలనీ లోతట్టు ప్రాంతం కాబట్టి రోడ్ ఎత్తు పెంచుట కొరకు 17 లక్షల నిధులతో రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని, ఈ రోడ్డు వేయడం వల్ల ముంపు సమస్య దాదాపు పరిష్కరించబడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సలావుద్దీన్, రహన్ ఖాన్, అస్లాం, సత్యనారాయణ యాదవ్ సతీష్, షఫీ, మాణిక్ గుప్తా, పాల్గొనారు.

## శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లిని దర్శించుకున్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, జులై 17 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి మూసాపేట్ లోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా బోనాల జాతర కు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు గురువారం బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ అమ్మవారి కృప కటాక్షలకు పాత్రులైన తెలంగాణ రాష్ట్ర కార్మికులు, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులకు ఆహ్లాదకరంగా అనంతగిరిని తీర్చిదిద్దాలి

రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ ప్రతినిధి, జూలై 17(ప్రజాజ్యోతి) :** పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా అనంతగిరి గుట్ట ప్రాంతాన్ని తీర్చిదిద్దాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులకు సూచించారు. గురువారం వికారాబాద్ జిల్లాలో సభాపతి పర్యటనలో భాగంగా అనంతగిరిగుట్ట పైన అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పర్యావరణ పట్టణ పార్క్ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, పట్టణ కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్ లో క్రీడా ప్రాంగణం పునః నిర్మాణం, బ్యాట్మెంటన్ కోర్టు ఏర్పాటు నిర్మాణ పనులకు శంకుస్థాపనలతో పాటు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి అటవీ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమంలో సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి అధికారులనుద్దేశించి మాట్లాడుతూ... అనంతగిరి అటవీ ప్రాంతంలో పర్యాటకులకు మంచి అనుభూతి, సంతృప్తిని కలిగించే విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. సుదీర్ఘ కాలంగా అవసరానికి వచ్చే నిర్మాణాలతో పాటు సదుపాయాలను నాణ్యతతో పకడ్బందిగా పట్టాలని ఆయన అధికారులకు సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ఆకుపచ్చ తెలంగాణ దిశగా పెద్ద మొత్తంలో మొక్కలు నాటేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. కోటి రూపాయల వ్యయం తో చేపట్టే వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్ పునఃనిర్మాణ, బ్యాట్మెంటన్ కోర్టు పనులను నాణ్యత లోపము లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారిని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా అనంతగిరి అటవీ ప్రాంతంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్, డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్డీవో వాసు చంద్రలతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జులై 17(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్తోమత లేక జకుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ.60,000/-, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్)ని మంజూరు చేయించి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ శ్రీనివాస్ నగర్ వాసులు కొత్ర కళావతి -రూ.21,500/-, కె .సింధు - రూ.37,500/- సీఎంర్ఫ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక చొరువతో కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు 12 కోట్ల 28 లక్షల నిధులు మంజూరు



**కుత్బుల్లాపూర్ జులై 17(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కొరకు పార్టీ నాయకులు పలు సమస్యలు జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జ దృష్టికి తీసుకొనివచ్చిన వెంటనే మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి బిటి రోడ్లు,సిసి రోడ్లు, డ్రైనేజీ,చెరువు సుందరికరణ, మౌలిక సదుపాయలకు 12 కోట్ల 28 లక్షలు మంజూరు చేపించడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ దూలపల్లిలోని పలు కాలనీలు, కొంపల్లి ఊర చెరువును కాలినడకన సందర్శించి అక్కడి ప్రజతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. అందులో భాగంగా జిమ్మి దేవేందర్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం లో మాజీ ఎమ్మెల్యే గారు పాల్గొని అభివృద్ధి పనులను కొంపల్లి మున్సిపాలిటీ ప్రజలకు తెలియజేసారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్, మున్సిపాలిటీలో దశలవారీగా అభివృద్ధి పనులు చెప్పాడుతామని హామీ ఇచ్చారు. పత్రిక సమావేశం ద్వారా కొంపల్లి మున్సిపాలిటీ ప్రజల తరుపున ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 70 లక్షలతో పిఎంఆర్ ఎన్‌క్లేవ్ (నియోలజీస్) నుండి దుర్గా నర్సరీ గార్డెన్స్ ద్వారా చావల వరకు 600ఎం ఎం డయా ర్సీసీ పైప్‌లైన్, కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.1లోని రాఘవల్ వేర్ హౌసింగ్ ఎదురుగా (ఓపెన్ లేఅవుట్) నుండి పామ్ మెడోస్ గేట్ వరకు ఇన్నోవేటివ్ స్పేస్‌లను క్రాఫ్టింగ్ మంజూరైంది.. కోటి 50 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.1లో పామ్ మెడోస్ గేట్ నుండి శాంతి నగర్ కాలనీ మీదుగా స్ప్లెండిడ్ అపర్ణ పామ్ అవెన్యూ మరియు సహజ సెరీన్ అపార్ట్‌మెంట్ నుంచి పట్టన ప్రకృతి వనము మీదుగా అపర్ణ సెప్టిక్ ట్యాంక్ వరకు 600ఎం ఎం డయా ర్సీసీ పైప్‌లైన్ మంజూరైంది..45 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.1లోని సర్వీస్ రోడ్ వద్ద మికాసా స్టెర్లింగ్ రోడ్డు ద్వారా నోముల నిర్వాణ ద్వారా అపర్ణ పామ్ వరకు స్ డబ్ల్యు జి పైప్‌లైన్ మంజూరైంది.. 43 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.06లో అను ఫర్నిచర్ షాపు నుండి లక్కీ టెంట్ హౌస్ వరకు సీసీ రోడ్డు మంజూరైంది.. 5 కోట్లతో కొంపల్లి మున్సిపాలిటీలోని వార్డు నెం.1లోని ఊర చెరువు కట్టను సుందరీకరణ.. 35 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.08లో శ్రీ వేద నిలయం నుండి బాలాజీ విల్లాస్ వయా సాయి హంస నిలయం వరకు వైష్ణో ఎన్‌క్లేవ్‌కు చేరుకునే రోడ్డు మంజూరైంది. కొంపల్లి మున్సిపాలిటీలో వార్డు నెం.08లో నారాయణ స్కూల్ ద్వారా స్వి రెసిడెన్సీని స్ వి సి బ్రుందావన్ హైట్స్ వరకు మంజూరైంది..3 కోట్లతో కొంపల్లి మున్సిపాలిటీ లోని పారిశ్రామిక ప్రాంతంలో దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం జంక్షన్ నుండి ధనరేఖ నిలయం వరకు బిటి రోడ్డు మంజూరైంది..50 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.08లో సంజీవని మెడికల్ షాప్ నుండి విబ్రాంత్ విద్యుత్ అపార్ట్‌మెంట్ నుండి దుర్గా ఎన్‌క్లేవ్ వరకు సిసి రోడ్డు మంజూరైంది.



ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కాందడి సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, కౌన్సిలర్ బి.శివ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి,కావాలి శివాజీ,అంజి ముదిరాజ్, షేక్ ఇబ్రహీం, జయాభేరి గోపాలరెడ్డి, అశోక్ రెడ్డి,పూర్ణచంద్ర రావు, నవీన్ ముదిరాజ్, రాము గౌడ్,రాజేష్ గౌడ్, సాయి యాదవ్, నాగరాజు యాదవ్, దప్పు నరేందర్,కుట శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, చందర్ నాయక్, విజయ్ నాయక్, రాజశేఖర్‌తో పాటు కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ టూరిజం మరియు సంస్కృతిక శాఖ సలహాదారులు

దరువు అంజన్న

**కుత్బుల్లాపూర్ జులై 17(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం మల్లారెడ్డి నగర్ -1 లోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా బోనాల జాతరకు మల్లారెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు వై.పద్మగిరి, ప్రధాన కార్యదర్శి, డి సికిందర్ రావు, ఆహ్వానం మేరకు గురువారం ఉదయం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రు



లైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ టూరిజం, సాంస్కృతిక శాఖ సలహాదారుడు దరువు అంజన్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, మల్లారెడ్డి నగర్ కాలనీ ఆలయ కమిటీ సభ్యులు ఎన్.ఓంకార్ రెడ్డి, సి.శివరాజ్, హనుమంత్ రెడ్డి, రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి, దయాకర్ రెడ్డి, తెలంగాణ సాయి, ఏవి రావు, రమేష్, నారాయణ్ణయుడు, రవిచంద్ర, పెంటేష్, పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల పండుగ

టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, జులై 17 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల పండుగ జరుపుకుంటున్నామని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. బోనాల జాతర సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లో బోనాల ఉత్సవాలకు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకు లతో కలిసి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా బండి రమేష్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, టెంపుల్ కమిటీ చైర్మన్‌లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్, మహిళ నాయకురాలు, భక్తులు తదితరులు



## పీఆర్టియు టీఎస్ పరిగి సభ్యత్వ నమోదు





**పరిగి, జూలై 17 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల అధ్యక్షులు బుగ్గయ్య గౌరవ అధ్యక్షులు ఉస్మాన్ అలీ ప్రధాన కార్యదర్శి రాకేష్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ పీఆర్టియు టీఎస్ పరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం జడ్పిహెచ్ఎస్ బాలికలలో పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుగ్గయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల సాధనకై మండల శాఖ ముందున్నదని తెలిపారు. మండలం లోని పెండింగ్ బిల్లుల సమస్యల గురించి ఉపాధ్యాయుల సర్దుబాటు సమస్యల గురించి ఎస్జిటి ఉపాధ్యాయుల సమస్యల గురించి రాష్ట్ర, జిల్లా శాఖ కు వివరించారు. అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ మాట్లాడుతూ పీఆర్టియు సభ్యత్వం ఒక వరం గత 52 సంవత్సరాలుగా అనేక సమస్యలను సాధించడంలో పీఆర్టియు సంఘం ముందుందని ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం పనిచేస్తున్న ఏకైక సంఘం పీఆర్టియు అని అన్నారు. అనంతరం పెండింగ్ బిల్లులు సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేవిదంగా చూస్తామని తెలియ చేశారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి,గోపాల్, శంకర్, సుభాష్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామాంజనేయులు, వెంకటయ్య, ఉపాధ్యక్షులు బి. శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్, జిల్లా బాధ్యులు ఇబ్రాహీం, రాజేష్ రాథోడ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, రాఘవేందర్, శీనయ్య, జైపాల్ రెడ్డి, పాండు, జావేద్, వెంకట్ ప్రసాద్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి ముగ్గు పోసిన సీరియల్ నాయకుడు ముకుందాపూర్ సాయిలు



**యాలాల్ జూలై 17 ప్రజాజ్యోతి :** యాలాల మండలం ముకుందాపూర్ గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లుమంజూరైన లబ్ధిదారులతో, ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ చేసి ముగ్గు పోయడం జరిగిందని సీనియర్ నాయకులు సాయిలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ, ముగ్గు పోసిన అనంతరం వారు మాట్లాడుతూ.... ప్రతిష్టాత్మకంగా నిబంధన మేరకు నిర్మాణం జరిగేలా చూస్తామని అన్నారు. ఇంటి నిర్మాణానికి విడతల వారీగా నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని తెలిపారు. లబ్ధిదారులు పనులు ప్రారంభించుకుని తొందరగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు పూర్తి చేయాలని పేర్కొన్నారు.

## నిజాంపేట్ సర్వే నెంబర్-93 బృందవన్ హిల్స్ పార్క్ స్థలం కబ్జాదారులను వెంటనే అరెస్టు చేయాలి

- కె.యేసు రత్నం సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు
- నిజాంపేట్ సర్వే నెంబర్-93 ప్రభుత్వ స్థలాని కాపాడాలి



**కుత్బుల్లాపూర్ జులై 17(ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బృందవన్ హిల్స్‌లోని పార్క్, సర్వే నెంబర్-93 ప్రభుత్వ స్థలం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమనికి సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.యేసు రత్నం పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ సర్వే నెంబర్-93,95 ప్రభుత్వ స్థలం, నిజాంపేట్ సర్వే నెంబర్-94 ప్రవేటు స్థలం అంటే పట్టా భూమి అని అన్నారు. బృందవన్ హిల్స్ కాలనీ ఏర్పడప్పుడు స్థానికంగా వున్న సర్వే నెంబర్-93 ప్రభుత్వ భూమిలో కొంత స్థలని స్థానికంగా వున్న బృందవన్ హిల్స్ ప్రజల అవసరానికి పార్క్ కేటాయించారు. అని అన్నారు. నిజాంపేట్ సర్వే నెంబర్-93 ప్రభుత్వ స్థలం గతంలో కొంత కబ్జా చేశారు. మిగిలిన పార్క్ స్థలం కూడా కబ్జా చేసే ప్రయత్నంలో భాగంగా ధ్వషం చేసి వుంటారు అని అన్నారు. కనుక వెంటనే సర్వే నెంబర్ 93 ప్రభుత్వ స్థలం, పార్కును కాపాడాలని, అలాగే కబ్జాదారులను అరెస్టు, కఠినంగా శిక్షంచాలని వారు డిమైండు చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలరావు, దాస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాషన్ స్టోర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్




**కూకట్ పల్లి, జులై 17 (ప్రజాజ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ మెయిన్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన సాండీ ఫ్యాషన్స్ మెన్స్ వేర్, మతియు సాండి స్పోర్ట్స్ ను ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జగద్గిరిగుట్ట సిఐ నరసింహతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్టోర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలుపుతూ మీరు ఏర్పాటు చేసుకున్న ఫ్యాషన్ స్టోర్ మంచి బిజినెస్ జరుపుకొని దినదిన అభివృద్ధి చెందుతూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనీల్ రెడ్డి, వెంకట్ నాయక్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, ఆదర్శ్, మహేష్, ఆకాష్, శివప్రసాద్ కుంచెల, వల్లేపు మోసెస్, అజయ్, శివ గంగాధర్, రంజిత్, పుష్పందర్, చక్రి, నాని, మైపాల్ రెడ్డి, మనోజ్, శ్రీకాంత్, జయంత్, చిన్న, జోయల్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆషాడ మాస గోరింటాకు సంబరాలు

జగిత్యాల టౌన్, జులై 17,( ప్రజాజ్యోతి)
జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉన్న గోరింటాకు మొక్కల నుండి గోరింటాకు సేకరించి విద్యార్థినిలు దాన్ని మెత్తగా రుబ్బి చేతులకు అలంకరించుకున్నారు .ఈ సంబరాలు ఎన్ఎస్ఎస్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగాయి.ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ చంద్రయ్య మాట్లాడుతూ అనాదిగా అన్ని మతాలవారు గోరింటాకును ఏదో ఒక సందర్భంలో ఆచారంగా వాడుతున్నారు అని దానివల్ల అనేక ఉపయోగాలు



ఉన్నాయని పేర్కొన్నారు .హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ నీరజ మాట్లాడుతూ గోరింటాకు వర్షాకాలంలో సంభవించే అనేక బ్యాక్టీరియా ఫంగల్ వల్ల కలిగే చర్మవ్యాధుల నుండి ఉపశమనాన్ని ఇస్తుందని అదేవిధంగా చుండ్రు నివారణకు, జుట్టు పెరుగుదలకు బాల నెరుపు నివారించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.గోరింటాకు అనేక ఔషధ గుణాలను కలిగి ఉందని ఉద్ఘాటించారు.కళాశాల విద్యార్థులు అధ్యాపక బృందం గోరింటాకును చేతులకు అలంకరించుకొని మురిసిపోయారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎన్.సంగీతారాణి డి.సుజాత ,వాసవి, వరప్రసాద్ ,జమున ,జోత్స్న, సునీత ,వీణ ,రశ్మిత, ఇర్ఫానా యాస్మిన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాసరలో త్రిబుల్ ఐటీ సీటు సాధించిన మధురిమకు ఘన సన్మానం

మల్లాపూర్ జూలై 17,ప్రజాజ్యోతి

మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన దువ్వ మధురిమ బాసరలో త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం పట్ల చిట్టాపూర్ గ్రామానికి చెందిన విద్యావంతులు హర్షం వ్యక్తం చేస్తూ మధురిమను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులు మధురిమను ఆదర్శంగా తీసుకొని విద్యను అభ్యసించాలని తద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. సెల్ఫోన్లో నిమగ్నం కాకుండా



చదువుతోపాటు సంస్కారాన్ని నేర్చుకోవాలని విద్య విలువలను వినయాన్ని నేర్పుతుందని అన్నారు. మధురిమ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులకు గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కటకం జనార్ధన్,విష్ణువర్ధన్ రాజు, దురిశెట్టి రాజేశం,సాయికుమార్, దీకొండ శ్రీధర్,నాగభూషణం, బుజ్జి గౌడ్,అందే సత్యం,నరేష్, పవిత్ర, శ్రీనివాస్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో 13 మంది కుటుంబ నియంత్రణ ఆపరేషన్

జమ్మికుంట, జూలై17( ప్రజాజ్యోతి ):

జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి లో
జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ఆదేశాల మేరకు గురువారం పురుషులకు వెసెక్టమే ఆపరేషన్లు పెంచినట్లు హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్



రెడ్డి తెలిపారు.. డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ చందు ఆధ్వర్యంలో 13 మంది పురుషులకి వెసెక్టమి – కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశామని తెలిపారు.. జనాభా పెరుగుదల నివారణకు ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు.

## జవహర్ నవోదయకు దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి, జూలై 17(ప్రజా జ్యోతి):
జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి మంగతాయారు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని, డిసెంబర్ 13న ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అదునాతన, నాణ్యమైన, క్రమ శిక్షణ, క్రీడల్లో ప్రతిభతో పాటు




అనేక సకల సదుపాయాలతో విలువలతో కూడిన విద్యను అందించేందుకు కేంద్ర మాననవనరులశాఖ ఆధ్వర్యంలో జవహర్ నదోదయ విద్యాలయాలు ఏర్పడ్డాయి. ఉమ్మడి జిల్లాలో 1986 కరీంనగర్ చొప్పదండి లో మాత్రమే నవోదయ విద్యాలయం ఏర్పాటైం ది. ఇక్కడ కార్పొరేట్ విద్య కంటే కూడా అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను బోధిస్తున్నారు. ఏటా అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతుండడంతో వారు దేశంలోనే ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు. ప్రతి సంవత్సరం 10వ ,12వ తరగతిలో 100 శాతం ఫలితాలని సాధిస్తున్నదని, మన జిల్లాలోనే అగ్రగామిగా ఉన్నదని మంగతాయారు చెప్పారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో జాప్యం ఎందుకు

### విద్యారంగా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి. ఎస్ ఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజినీకాంత్

జగిత్యాల టౌన్, జులై 17,(ప్రజాజ్యోతి)
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి
పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజినీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినక విద్యారంగాన్ని పూర్తి గా నిర్వీర్యం చేస్తున్నారు అధికారంలోకి వస్తే విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని గొప్పలు పలికారు కానీ రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుంది తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలి బకాయిలు విడుదల కాకడకపోవడం వల్ల బడ్జెట్ కళాశాలలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి. అదేవిధంగా సమస్యలను సమీక్ష చేసి పరిష్కరించాలి కానీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్దాం అంటే కనీసం రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేని దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది విద్యను నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని మండిపడ్డారు విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి మౌలిక వసతులు కల్పించాలి ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటివరకు 30% పుస్తకాలు తక్షణమే పుస్తకాలు అందించాలి, రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గ విద్యార్థులకు విద్యను దూరం చేయడం కోసం పాలిటెక్నిక్ విద్యలో 1000 ర్యాంకు వచ్చిన వారికే రియంబర్స్మెంట్ అందిస్తామని చెప్తుంది ఈ సరైన పద్ధతి కాదు చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి రియంబర్స్మెంట్ అందించాలి, జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్ కె ఎన్ ఆర్ జూనియర్ కళాశాలలో అదనపు గదులు




నిర్మించాలి మూత్రశాలలు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి విద్యార్థులకు సరైన సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలి బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ చందు, రాకేష్ ,చంటి ,నిఖిల్ అనూష ప్రవళిక తదితరులు పాల్గొన్నారు

## చెరువుల్లోకి చేప చేరేనా చేపా..చేపా.. ఎప్పుడొస్తావ్

- ఈ ఏడాది చేప పిల్లలను చెరువుల్లోకి వదలరా..?
- ఆందోళన చెందుతున్న మత్స్యకారులు
- తమ ఉపాధిని దెబ్బతీయొద్దని ప్రభుత్వానికి వినతి.
- మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి చేయూత

జగిత్యాల,జులై 17, (ప్రజాజ్యోతి)
మత్స్యకారులు కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న జీవనప్రమాణాల పెంపు, ఉపాధి కల్పనకు గత ప్రభుత్వం చెరువుల్లో ఉచితంగా చేపపిల్లల పంపిణీ చేపట్టంది.రాష్ట్రంలో ఉన్న మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసం అమలు చేస్తున్న నూరు శాతం రాయితీపై చేప పిల్లల పంపిణీ పథకం పై నీలినీడలు కమ్ముకుంటున్నాయి.ఈ పథకం అమలు పై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ప్రతి సంవత్సరం మే నెలలోనే ఈ పథకం కోసం రాష్ట్ర అధికారులు టెండర్లు పిలిచే వారు.అయితే ఈ ఏడాది జులై నెల మొదలైనప్పటికీ నేటి వరకు టెండర్ల ప్రక్రియ ప్రారంభించలేదు. ప్రభుత్వం ఈ పథకం పై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం వల్లే టెండర్ల ప్రక్రియ ప్రారంభం కాలేదని తెలుస్తోంది.
ుమొత్తం మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు: 274
ుసహకార సంఘాల్లోని మొత్తం సభ్యుల సంఖ్య: 19.220
ుజిల్లాలోని మొత్తం చెరువుల సంఖ్య : 672
ుఎల్లంపల్లి బ్యాక్ వాటర్ ఏరియా:8140 హెక్టార్లు
2016–2017 సంవత్సరంలో కార్యక్రమం ప్రారంభించగా ప్రతి యేటా అప్పటినుంచి జూన్ మొదటి వారంలోనే జిల్లా స్థాయిలో చేప పిల్లల సీడ్ సరఫరాకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయ్యేది. వర్షాలను బట్టి సీడ్ పంపిణీ జరిగేది. కానీ ఈ యేడాది జులై పూర్తికావస్తున్నా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో జిల్లా మత్స్య శాఖలో దీనిపై ఎలాంటి కదలిక రాకపోవడంతో జిల్లా లోని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు.

### కాంట్రాక్ట్ సిస్టమ్ బంద్ చెయ్యాలి

గత సంవత్సరంలో టెండర్లు తొందరగా కాకపోవడంతో జిల్లాలో చేప పిల్లల సప్లై



చాలా ఆలస్యం అయింది. చెరువుల్లో సీడ్ డైరెక్ట్ గా పోస్తే చేపలు సరిగా పెరగక నష్టపోతం.కాంటాక్ట్ సిస్టమ్ బంద్ పెడితేనే బాగుంటుంది.ఈ సంవత్సరం అయినా చేప పిల్లలు త్వరగా సప్లై అయ్యేట్లుగా చూడాలి.
కట్కూరి రాజేందర్, మత్స్యకారుడు

గతేడాది 7.76 కోట్ల చేపపిల్లల పంపిణీ
2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జగిత్యాల జిల్లాలో ఉన్న 674 చెరువుల్లో, 1,0384,952 కోట్లు వెచించి 77,60,716 లక్షల చేపపిల్లల సీడ్ ను వదిలారు. అయితే గతేడాది ప్రభుత్వ ఆదేశాల మేరకు మే నెలలోనే టెండర్ల ప్రక్రియ మొదలు పెట్టి జూన్ మొదటి వారంలోపే పూర్తి చేశారు. అయితే వర్షాలు



ఆలస్యంగా రావడంతో చేపపిల్లల పంపిణీ కూడా ఆలస్యం అయింది.
నేటికీ ఊసేలేని టెండర్ల ప్రక్రియ..
ప్రతి ఏడాది మే నెలలోనే చేపపిల్లలను కొనేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం టెండర్లు పిలిచేది. వర్షాలు కురిసి చెరువుల్లో నీరు చేరగానే మత్స్యకారులకు ఆ శాఖ అధికారులు వందశాతం సబ్సిడీపై చేప పిల్లలను పంపిణీ చేసేవారు. ఈ ఏడాది మే నెల పూ రైనా ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు. చేపపిల్లల కొనుగోలుకు టెండర్లు పిలవాల్సి ఉన్నా.ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టడంలేదని.దీంతో ఈ ఏడాది కూడా చేప పిల్లల పంపిణీ లేనట్టేనని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ జీవనోపాధిని దెబ్బతీయొద్దని.ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నారు.
ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ బదులుగా నగదు బదిలీ చేయాలని ఆలోచన
రాష్ట్రంలోని మత్స్యకారుల కోసం ఉచిత చేప పిల్లల పంపిణీ పథకానికి బదులుగా నగదు బదిలీ చేసే ఆలోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. దీనికి సంబంధించి టెండర్ల ప్రక్రియలో జాప్యం జరుగుతోందని, ఈ ఏడాది చేప పిల్లల పంపిణీకి బదులుగా నగదు బదిలీ చేస్తే ఎలా ఉంటుందనే దానిపై చర్చ జరుగుతోందని తెలుస్తోంది. ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం బదులుగా నగదు బదిలీ చేయాలని యోచిస్తోంది.కానీ కొన్ని సహకార సంఘాలకు బ్యాంకు అకౌంట్ లేకపోవుడు కోసమేరుపు. ఆ సహకార సంఘాలకు నగదు బదిలీ ఎలా చేస్తారో చూడాలి.

### నగదు బదిలీ ఎప్పటి నుండో ఉన్న డిమాండ్

చేప పిల్లల సరఫరా కాంట్రాక్టర్లకు అప్పగించకుండా సొసైటీలకు నగదు బదిలీ



చేయాలని మత్స్యకారులు కొన్నేండ్లుగా డిమాండ్ చేస్తున్నారు. టెండర్ ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగిస్తే చెరువుల్లో పోయాల్సిన చేప పిల్లలను పోయడం లేదు. సైజు విషయంలోనూ తేడాలు ఉంటున్నాయి. దీంతో తాము నష్టపోతున్నామని మత్స్యకారులు అంటున్నారు. అయితే చేప పిల్లలకు బదులుగా సొసైటీ బ్యాంక్ ఖాతాలో నగదు జమ చేస్తే తామే అవసరమైనన్ని నాణ్యమైన చేప పిల్లలను కొనుగోలు చేసుకుంటామంటున్నారు. ఈ సీజన్ నుంచి ఈ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.
తోపారపు శ్రీహరి మత్స్యకారులు

## కరీంనగర్ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక

### జూలై 20న వైశ్య సమాజానికి ప్రత్యేక కార్యక్రమం
### ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు

కరీంనగర్ బ్యూరో, జూలై 17, (ప్రజాజ్యోతి)
జిల్లా కేంద్రంలోని వైశ్య భవన్లో ఈ నెల 20న (శనివారం) ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని మహాసభ జిల్లా అధ్యక్షుడు కన్న కృష్ణ నేతృత్వంలో ఏర్పాటు చేస్తున్నారు.ఈ సందర్భంగా కన్న కృష్ణ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగనుందని.
తల్లిదండ్రులు, యువకులు, యువతులు పెద్దఎత్తున పాల్గొనాలని మహాసభ పిలుపునిచ్చిందని.వివాహ సంబంధాలు వెతుకుతున్న ఆర్యవైశ్య కుటుంబాలకు ఇది ఓ మేలైన అవకాశమని, సంప్రదాయ పద్ధతుల్లో వధువు,వరుల వివరాలతో పరస్పర పరిచయానికి సానుకూల వాతావరణం కల్పిస్తామని



కన్న కృష్ణ తెలిపారు.ఇంకా, ఈసారి పునర్వివాహ పరిచయ వేదికను కూడా ప్రత్యేకంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.జీవితంలో అనుకోని పరిస్థితుల కారణంగా మళ్లీ వివాహ బంధానికి సిద్ధంగా ఉన్న వారు ఈ వేదికను వినియోగించుకోవాలని సూచించారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా వైశ్య సమాజాన్ని ఐక్యంగా నడిపించే దిశగా ఆర్యవైశ్య మహాసభ చొరవ తీసుకుంటోందని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం మహాసభ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు లేదా కార్యక్రమం రోజునా... రిజిస్ట్రేషన్..వైశ్య భవన్లో నమోదు చేసుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, కోశాధికారి పడకంటి శ్రీనివాస్,వివాహ పరిచయ వేదిక కమిటీ చైర్మన్ తొడుపునురి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గాయకుడు గసికంటి కుమార్ కు ఘనసన్మానం

చొప్పదండి, జూలై 17(ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన సింగర్ గసికంటి కుమార్ ఎన్నో పాటలు పాడుతూ రాస్తూ రాణిస్తున్నారు. అద్భుతంగా పాటలు పాడుతుండడంతో పలువురు ఆయనకు అభినందనలు వెల్లువెత్తిస్తున్నారు. ఈ మేరకు కుమార్ ఇటీవల తాను దేవత మూర్తి మావురాల ఎల్లమ్మ బోనాలపై పాటలు పాడుతూ ప్రముఖ సింగర్ మంగ్లీ చేత అద్భుతంగా పాడించి వీడియో చేశారు. మంగ్లీతో పాటు గసికంటి కుమార్ అద్భుతంగా పాడి ఆమెతోపాటు నృత్యం చేశారు. ఈ సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కొండగట్టు



చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గసికంటి కుమారును ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా సింగర్ గా రచయితగా గసికంటి కుమార్ అద్భుతంగా రానించడం చొప్పదండితోపాటు జిల్లాకు గర్వకారణం అన్నారు. కళా రంగంలో ఆయన ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. మావురాల ఎల్లమ్మ బోనాలపై అతను పాడిన పాట ప్రస్తుతం వైరల్ గా మారుతుంది అన్నారు. ప్రముఖ సినీ గాయని మంగ్లీతో పాడి నృత్యం చేసిన మావురల ఎల్లమ్మ బోనాల ఈ వీడియో సాంగ్ ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉందన్నారు. భవిష్యత్తులో కుమార్ మరిన్ని అద్భుతమైన పాటలతో రాణిస్తూ గొప్ప పేరు సాధించాలని ఆకాంక్షించారు. సినీ రంగంలో అడుగుపెట్టి సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మెన్ కొత్తూరి మహేష్ ,ముద్దం తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఈర్ల స్వామి,పెరుమండ్ల గంగయ్య, వొళ్లల కృష్ణ హరి, మునిగాల సుధాకర్, ముద్దసాని గంగన్న, రవీందర్, చందు, అనిల్, జనార్ధన్, పాషా , కొట్టే అశోక్,చీకట్ల కుమారస్వామి, కుందేళ్ళ బాలకిషన్, కళ్లెం రవీందర్ రెడ్డి, బుస భీమన్న, మామిడి శ్రావణ్, ఈర్ల కుమార్, పరుశరామ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సింగసాని ఓదేలు, దీకొండ రాజు, మా ఊరం రాములు, పొగాకుల లచ్చన్న, అయితరవేణి మల్లేష్, రమణ సాయి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.ఖ

## ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్ జులై 17(ప్రజా జ్యోతి)
అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ న్యాయవాదులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి న్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేశ్ న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొయిరి భూమయ్య, ఏపీపీ శ్యామ్ ప్రసాద్ రావు, ఏజీపీ దూడం అంజనేయులు, న్యాయవాదులు దివాకర్ రావు, భూసారపు బాలకిషన్ ప్రసాద్, జోగుల రమేష్, పడాల అంజయ్య, సామల



రాజేంద్ర ప్రసాద్, చీకటి సంతోష్ కుమార్, ఆవుల శివ కృష్ణ, అంబాల నర్సయ్య, స్నేహతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# పదేళ్లపాటు పందికొక్కులా దోచుకుతిన్నారు... మంత్రి పొంగులేటి.

**మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలని సీఎం లక్ష్యం....కాంగ్రెస్ అంటేనే కరెంటు ఫ్రీ.**
**సన్న బియ్యంతో పేదోడికి బుక్కెడు బువ్వ పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే.**
**అభివృద్ధి చేయటం చేతకాక విమర్శలు... మంత్రి పొంగులేటి.**
**మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి.**

సత్తుపల్లి జూలై17 ప్రజా జ్యోతి. మహిళ శక్తి సంబరాలను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో గురువారం వేంసూర్ రోడ్ లో గల రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు.





ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, సమాచార శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీజ,శాసన సభ్యురాలు రాగమయి తో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం తెలంగాణ జాతీయ గీతంతో సంబరాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా సంబరాలకు అనేకమంది మహిళలు కదం తొక్కారని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, ప్రతి నిరుపేద కాంగ్రెస్ ప్రభుత్వంలోని అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళ సమైక్యలకు పొదుపు చేయటవలన, కుటుంబం ఆర్థిక పరంగా, అభివృద్ధిలో ఉంటుందని, డ్వాక్రా మహిళలకు అనేక పథకాలను రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని, పావలా వడ్డీ రుణాలు, బస్సులు, క్యాంటిన్లు,మాల్ లు,భీమా వంటి బృహత్తర పథకాలను మహిళలు ఆర్థికంగా అభివృద్ధిలో ఉండేందుకు దోహద పడుతుందని తెలియజేశారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లు పరిపాలించి పందికొక్కులా దోచుకు తిన్నారని, 18 నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఉచిత బస్ ప్రయాణాన్ని మహిళలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. పదేళ్ల పాలనలో సన్న బియ్యం ఎందుకు ఇవ్వలేదని,డబల్ బెడ్ రూములు రాష్ట్రం మొత్తంలో 90వేల ఇండ్లు మాత్రమే మంజూరు చేసిందని, దానిలో నిర్మించింది 60వేలు, మొండి గోడలతో ఉన్నవి 30 వేల ఇండ్లు మాత్రమేనని, ఇప్పటికే ఆ దర్శనం అలాగే ఉందని తెలియజేశారు. ఎందుకని డబల్ బెడ్ రూమ్ లు ఇల్లు కట్టించలేదు, ఒక్క రేషన్ కార్డు ఇవ్వడం కూడా తెలియదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో 5.65 లక్షల రేషన్ కార్డ్ నన్ను పంపిణీ చేశామని,ఒక వ్యక్తికి 6 కేజీల సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. 10 సంవత్సరాల పాలనలో ఎవరికి వాళ్లు అభివృద్ధి చెందారే తప్ప, కమిషన్ కోసం కక్కుర్తి పడ్డారని, పింక్ కలర్ తప్ప వాళ్ళకి ఏమీ కనపడలేదని, కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడిగా గ్యాస్ రేట్లు పెంచుకుంటూ పోతే,పేద ప్రజలపై భారం పడకూడదని గ్యాస్ ధర ఎందుకు తగ్గించలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ..500 గ్యాస్ ఇస్తుంటే ఆనాడు ఎందుకు తగ్గించలేదని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద నిరుపేదలకు 10 లక్షలు ఉచిత వైద్యానికి అందిస్తుంటే,ఆనాడు ఎందుకు ఏర్పాటు అమలు చేయలేదని, బిజెపి రాష్ట్రాలలో కూడా సన్న బియ్యం అమలు చేయలేదు, కానీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యాన్ని అందిస్తుంటే ఆనాడు మీరెందుకు అందించలేదని ఆ పార్టీపై మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన ఏర్పడిన తర్వాత 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, రాబోయే కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉన్నతమైన స్థానాన్ని కల్పిస్తుందని, వాళ్లు ఆదర్శంగా ఉండేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్,పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ స్వేచ్ఛగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూలంగా ఉందని,కలర్స్ తో పని లేకుండా అందరికీ సంక్షేమం అందిస్తుందని తెలియజేశారు. గత ప్రభుత్వ కాలంలో అప్పులు ఊబిలో ఉంచినా, వాళ్లు అమలు చేసిన పథకాలను అమలు చేస్తూ, ఎక్కడ డోకా లేకుండా కొత్త పథకాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభివృద్ధి దశలో ముందుకు నడిపిస్తున్నామని అన్నారు. బెల్ట్ షాపులు మేము పెట్టలేదు,సన్న బియ్యం రేషన్ షాపులను పెంచాం అని, పేదోడికి సన్న బియ్యం తో బుక్కెడు బువ్వ పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఆనాటి ప్రభుత్వం ఎలక్షన్లు వస్తేనే డబల్ బెడ్ రూమ్ ఇల్లు బొమ్మ చూపించే వారని, బొమ్మ బొమ్మ లాగే మిగిలిపోయేదని అలా ప్రజలను మభ్యపెట్టి, వాయబాటలతో గెలిచి పరిపాలన సాగించారన్నారు. ఇవన్నీ రాష్ట్ర ప్రజల చూసి తట్టుకోలేక ఇష్టమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించుకున్నారని, అయినా ప్రతిపక్షం తీరు మారక విమర్శలు చేయటం తగదని, అభివృద్ధిని చూడలేక ఏం మాట్లాడుతున్నారు వాళ్లే తెలుసుకోవాలని అన్నారు. అనంతరం సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ ఒక మహిళగా ఉన్నతమైన స్థానంలో ఉన్నానని,అలాగే ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ మహిళగానే ఉన్నారని మహిళలు చదువుకుంటే కుటుంబం మొత్తం ఉన్నతమైన స్థితిలో ఉంటుందని,మహిళలు ఆర్థికంగా బలోపేతంగా ఉంటే ఆ కుటుంబం ఉన్నతమైన స్థానంలో ఉంటుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎలక్షన్ హామీలు భాగంగా అన్ని హామీలను అమలు చేస్తున్నారని, కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దటమే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. నియోజకవర్గంలో పది సంవత్సరాల కాలంలో బి ఆర్ ఎస్ సంవత్సరానికి కేవలం 12 ఇల్లు మాత్రమే కట్టించిందని,తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇంకా కావాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరగా మరో 1500 ఇండ్లు అందిస్తానని తెలిపారు. 1980 సంవత్సరంలోనే డ్వాక్రా గ్రూపులను స్థాపించింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ రుణాలను, చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేందర్ గౌడ్,తాసిల్దార్ సత్యనారాయణ,ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ నరసింహ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ ప్రభాకర్,5 మండలాల మండల పార్టీ అధ్యక్షులు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు,కమల్ పాషా , గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,ఇమ్మినేని ప్రసాద్,దొడ్డ శ్రీనివాసరావు, తోట సుజల రాణి,తుళ్లూరు బ్రహ్మయ్య,చింతలపాటి సత్యనారాయణ, చల్లగుండ్ల కృష్ణయ్య, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఐకెపి సిబ్బంది, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు ని కలిసిన సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి బృందం.

సత్తుపల్లి జూలై17(ప్రజా జ్యోతి). ఇటీవల సింగరేణి సంస్థలో డైరెక్టర్ (పర్సనల్ అడ్మినిస్ట్రేషన్,వెల్ఫేర్) గా నియమింపబడి మొదటిసారి సత్తుపల్లి విచ్చేసిన గౌతమ్ పోట్రు , ఐ.ఏ.ఎస్ ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ( ఐఎన్టీయూసీ ) సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్, ఐఎన్టీయూసీ బృందం పూల బొకేతో స్వాగతించి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం సాధించుటకు ఐఎన్టీయూసీ యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణిలోనే సత్తుపల్లి నుండి అత్యధికంగా సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా జరుగుతుందని,ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి సత్తుపల్లిలో జనరల్ మేనేజర్ నియామకం చేపట్టాలని



, జనరల్ మేనేజర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని , ఉద్యోగుల కోసం ఏర్పాటుచేసిన పి.వి.ఎన్ కాలనీలో మౌలిక వసతులు మెరుగుపరచాలని, ముఖ్యంగా కమ్యూనిటీ హాల్ ,స్విమ్మింగ్ పూల్ , ఓపెన్ జిమ్ మరియు భద్రతా నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు,పలు సమస్యలు పరిష్కరించా లని కోరారు. ఈ కార్యక్రమంలో రామారావు ( ఫిట్ సెక్రటరీ,జే.వి.ఆర్ ఓసి )బాలాజీ (ఫిట్ సెక్రటరీ, కిష్టారం ఓసి) నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ,జే.వి.ఆర్ సి. హెచ్.పి)నాయకులు కిషన్ రావు,రఫీ,రషీద్, నాగేందర్,శ్రీనివాసరావు, శ్రీధర్,మోసిన్ ఇతర ముఖ్య నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇల్లందు, జులై 17, ప్రజాజ్యోతి:

సీజనల్ వ్యాధుల పట్ల ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ డాక్టర్ డి. లలిత సూచించారు. గురువారం ఇల్లందు ఏరియా జియం ఆదేశాల మేరకు జెకె 5 ఓసిలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వర్షాలతో ఎక్కువ నీరు నిల్వ ఉండడం ద్వారా దోమల బెడద తీవ్రంగా ఉంటుందని, నివాస ప్రాంతాల్లో మురికి నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తద్వారా దోమలు దరిచేరవని డెంగ్యూ, మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలంలో




కలుషితమైన నీరు, ఆహారం, ఈగలు, దోమల వల్ల వ్యాధులు ప్రబాలే ప్రమాదం ఉందని, ముఖ్యంగా టైఫాయిడ్, కామెర్లు, విరోచనాలు, మలేరియా, డెంగ్యు వంటి వ్యాధులు ప్రబలుతాయని, కాచి చల్లార్చిన నీటిని త్రాగడం, బాగా ఉడికించిన ఆహారాన్ని తీసుకోవడం, నీటి పాత్రలు, వంట పాత్రలపై మూత పెట్టి ఉంచడం, మల విసర్జన చేసిన తర్వాత, ఆహారం తినే ముందు చేతులను సబ్బుతో కడుక్కోవడం వంటి చర్యల ద్వారా ఆరోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చని పేర్కొన్నారు. దోమలు పగటిపూట కుడతాయని, దోమ కుట్టిన 5 నుంచి 8 రోజుల తర్వాత వ్యాధి లక్షణాలు కనిపిస్తుంటాయని, ప్రస్తుతం వర్షాలు పడుతుండటం వల్ల దోమల బెడద ఎక్కువగా ఉంటుందని, దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను మట్టిలో పూడ్చడం, మురికి కాల్వల్లో చెత్త పేరుకోకుండా చూసుకోవడం, ఇంటి పరిసరాల్లో కొబ్బరి చిప్పలు పగిలిన కుండలు ఉంటే వాటిని తీసివేయడం ద్వారా దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవచ్చన్నారు. దోమకాటు బారిన పడకుండా తగు జాగ్రత్తలు (దోమ తెరలు, పొడవు చేతులుండే దుస్తులు) తీసుకోవడం వల్ల మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. డెంగ్యూను నివారించడానికి ఎలాంటి టీకాలు లేవని, దోమ కాటుకు గురి కాకుండా నివారణ చర్యలు మాత్రమే ప్రధానమన్నారు. ఈ కార్యక్రమంలో జెకె 5 గని మేనేజర్ పులి పుర్ణచందర్, రక్షణ అధికారి శివప్రసాద్, సంక్షేమ అధికారి ఇక్బాల్ షరీఫ్, గుర్తింపు సంఘ నేత ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ప్రాతినిధ్య సంఘ నేత రాము, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జూలై 23 తేదీన జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

- **నూతన జాతీయ విద్య విధానాన్ని- 2020 రద్దు చేయాలి**
- **ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్**

భద్రాచలం టౌన్, జులై 17(ప్రజాజ్యోతి):

రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి జులై 23 తేదీన జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని, ఈ బందులో అత్యధికంగా విద్యార్థి లోకం పాల్గొనాలని, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ కోరారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు దేవేందర్ అధ్యక్షత వహించగా అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర కాలం గడుస్తున్న ఇంతవరకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను విడుదల చేయలేదని, దీని కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, యజమాన్యాలు విద్యార్థులను తీవ్రస్థాయిలో గురి చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాల కు స్వంత భవనాలు లేక అద్దె భవనాల్లో పాఠశాల నడిపించడం వలన విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల పాఠశాల కు స్వంత భవనాలు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు.దూర ప్రాంతల నుంచి వచ్చే విద్యార్థులకు ఉచిత బస్ పాసులు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో




విద్యా రంగంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సుప్రియ,తేజ,లాహరి,స్పందన, కీర్తి, కావ్య,మధు, సందీప్,సాహుల్, ప్రవీణ్,సాయి వర్మ,అక్షిత్, చరణ్,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్ జులై 17(ప్రజా జ్యోతి) అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ న్యాయవాదులతో



కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి న్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేశ్ న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొయిరి భూమయ్య, ఏపీపీ శ్యామ్ ప్రసాద్ రావు, ఏజీపీ దూడం అంజనేయులు, న్యాయవాదులు దివాకర్ రావు, భూసారపు బాలకిషన్ ప్రసాద్, జోగుల రమేష్, పడాల అంజయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, చీకటి సంతోష్ కుమార్, ఆవుల శివ కృష్ణ, అంబాల నర్సయ్య, స్నేహతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో సిపిఎం పోటీ.

**నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలి.**
**సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్.**

పాలేరు జూలై17 ప్రజా జ్యోతి

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో జడ్పిటిసి ఎంపీటీసీ, సర్పంచుల అన్ని స్థానాలలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు( సిపిఐఎం) పోటీ చేస్తుందని సిపిఎం నాయకులు, కార్యకర్తలు,ఎన్నికలకు సిద్ధం కావాలని సిపిఎం పాలేరు నియోజకవర్గ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం




మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పోరాటాల పురిటిగడ్డ పాలేరు నియోజకవర్గంలో సిపిఎం పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేయటం ఖాయమని, ప్రజలు కూడా ప్రజల కోసం పనిచేసే నాయకుల్ని కోరుకుంటున్నారని, నిత్యం ప్రజా సమస్యల కోసం ప్రజల తరఫున పోరాడే జెండా సిపిఎం అని తెలిపారు. సిపిఎం పార్టీ నియోజకవర్గంలోని జడ్పీటీసీ ,ఎంపీటీసీ, సర్పంచులు, వార్డు సభ్యులతో సహా అన్ని స్థానాల్లో పోటీ చేస్తున్నామని, ఇందుకుగాను కమ్యూనిస్టు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మల్లెల సన్మతరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, డివిజన్ కమిటీ సభ్యులు బిక్కసాని గంగాధర్, ఎడవల్లి రమణరెడ్డి,శీలం గురుమూర్తి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు గన్య నాయక్, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఇసుక లారీలను నియంత్రించాలి.

**- ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల వరకు పట్టణంలో లారీల ప్రవేశం నిషేదించాలి**
**-డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయ సూపరిండెంట్ కి వినతి పత్రం**

భద్రాచలం టౌన్, జులై 17(ప్రజాజ్యోతి): చర్ల,దుమ్ముగూడెం ఇసుక ర్యాంపుల నుండి అధిక లోడు తీసుకొని అతివేగంగా భద్రాచలం పట్టణంలో పయనిస్తున్న ఇసుక లారీలను నియంత్రించాలని డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆది సతీష్ బాబు లో డిమాండ్ చేశారు. గురువారం డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వేగంగా పయనిస్తున్న ఇసుక లారీలను నియంత్రించి ప్రమాదాల నుండి కాపాడాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయ సూపరిండెంట్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సతీష్ బాబు ఆది లు మాట్లాడుతూ అధికలోడులతో అతివేగంగా సమయం సందర్భం లేకుండా పాఠశాలల జోన్ల మీదుగా లారీలు ప్రయాణించడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. బుధవారం ఇసుక లారీ అతివేగంగా పట్టణంలోని నన్నపనేని మోహన హైస్కూల్ సమీపంలో ట్రాన్స్ఫర్ అని ఢీకొనగా మూడు స్తంభాలు కూలిపోయాయి అని అర్ధరాత్రి ఆ సంఘటన జరగడంతో పెను ప్రమాదం తప్పిందని అదే ఉదయం పనివేళలో జరుగుతే తీవ్ర ప్రాణ నష్టం జరిగి ఉండేదని అన్నారు. ఇసుక లారీలను నియంత్రించేందుకు పోలీస్ ఆర్టీవో శాఖలను సమన్వయం చేసి ఉదయం 6 గంటల నుండి రాత్రి పది గంటల వరకు పట్టణంలో ఇసుక లారీలను నిషేధించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా వందల కొద్ది లారీలు అధిక లోడులతో ప్రయాణించడం వల్ల రోడ్డును ధ్వంసం అయిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు ఇసుక ర్యాంపుల నిర్వాహకులతో కుమ్మక్కవటంతోనే ఇటువంటి సంఘటనలు కొనసాగుతున్నాయని అధికారులు ఇకనైనా చిత్తశుద్ధితో పనిచేసే ఇసుక లారీలను నియంత్రించాలని కోరారు. వీలైనంత త్వరగా ఇసుక లారీల నియంత్రణ జరగకపోతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సరిహద్దుల దృక్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాకదాని మురళీకృష్ణ,పోసి, అజయ్ కుమార్,శ్రీను, నాని,సంతోష్ తదితరులు పాల్గొన్నారు



## గ్రీన్ గ్రో పాఠశాలలో ఘనంగా గోరింటాకు ఉత్సవాలు

చిట్యాల జులై 17(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రో ఉన్నత పాఠశాలలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు కలిసి తమ చేతికి ప్రకృతి సిద్ధంగా వచ్చిన







గోరింటాకు ను అలంకరించుకున్నారు ఉపాధ్యాయులు గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తూ ఆషాడమాసంలో మాసం లో గోరింటాకు పెట్టుకోవడం వల్ల వర్షాకాలంలో వచ్చే అనారోగ్యాలు గోరింటాకు ద్వారా వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చు అని, ఆయుర్వేద శాస్త్రంలో గోరింటాకు ఎంతో విశిష్టత ఉందని, దీనివల్ల మానవ శరీరంలో ఉన్నటువంటి వేడిని, అనారోగ్య సమస్యలను, రక్తప్రసరణ వంటి వాటిని గోరింటాకు ఉపయోగపడుతుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

:
కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ గురువారం ఉదయం కోదాడలోని ప్రభుత్వ 30 పడకల దవాఖానాలను పరిశీలించారు. ఓపి రిజిస్టర్ను పరిశీలించి వివరాలను



అడిగి తెలుసుకున్నారు, గైనకాలజిస్ట్ పద్మావతి లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు, ఆసుపత్రిని పరిశీలనకు వచ్చిన ప్రతిసారి గైనకాలజిస్ట్ విధులలో కనిపించడం లేదని ఆసుపత్రి సూపర్డెంట్ %ణతీ% దశరథ ను నివేదిక సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఔషధాల స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు, అన్ని రకాల పేషెంట్లకు మందులు అందుతున్నాయా అడిగి తెలుసుకున్నారు, అనంతరం ప్రసూతి గదిలో సాధారణ ప్రసవాలు ఎన్ని జరిగాయి



డ్యూటీ డాక్టర్ను వైష్ణవిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ సాధారణ ప్రసవం అయిన రెడ్ల కుంట గ్రామానికి చెందిన ముత్యాల శిరీష తో కలెక్టర్ మాట్లాడారు, డాక్టర్లు వైద్యం సరిగా నిర్వహిస్తున్నారా, సకాలంలో మందులు అందజేశారా, పుట్టిన బాబుకు వ్యాక్సినేషన్ చేశారా లేదా అని శిరీషను కలెక్టర్ అడిగారు. అక్కడనుండి కొత్తగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ రూమును పరిశీలించారు, కొత్త బ్లాక్ కొరకు జరుగుతున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. లేఅవుట్ ను పరిశీలించి వారానికి ఒకసారి జరుగుతున్న పనుల యొక్క నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ ఆలి, డిసిహెచ్ఎస్ యస్. వెంకటేశ్వర్లు డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# హత్యయత్నానికి పాల్పడ్డ సుపారీ గ్యాంగ్ అరెస్ట్

### రియల్ ఎస్టేట్ వ్యాపారంలో గొడవలతో హత్యకు సుపారీ ఇచ్చిన సభావాత్ శ్రీను నాయక్

### బాలనగర్ పీఎస్ లో వివరాలు వెల్లడించిన డిఎస్పి వెంకటేశ్వర్లు, సిఐ నాగార్జున గౌడ్

జడ్చర్ల, జూలై 17(ప్రజాజ్యోతి): రియల్ ఎస్టేట్ వ్యాపారంలో లావాదేవీల విషయంలో గొడవలు జరగడంతో వ్యక్తి హత్యకుసుపారి తీసుకొని హత్యాయత్నానికి ప్రయత్నించిన సుపారీ గ్యాంగ్ లో ఏడుగురిని బాలనగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించగా మరో ముగ్గురు తప్పించుకున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా డిఎస్పి పి వెంకటేశ్వర్లు జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ గురువారం సాయంత్రం బాలానగర్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు. బాలనగర్ మండల పరిధిలోని సింగమ్మగూడ తండాకు చెందిన సభావత్ శ్రీను నాయక్ (సేవాలాల్ శ్రీను) 42 అదే గ్రామానికి చెందిన సభావత్ బాలు నాయక్ 38 తో కలిసి గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారని వ్యాపార విషయంలో లావాదేవీల విషయంలో శీను నాయక్ కు బాలు నాయకుల మధ్య గొడవలు జరిగాయని పాత గొడవలను మనసులో పెట్టుకున్న సభావత్ శ్రీను నాయక్ ఎలాగైనా బాలునాయక్ అంతం చేయాలని ఉద్దేశంతో హైదరాబాద్ కు చెందిన కొందరు వ్యక్తులకు సుపారీ ఇచ్చి బాలు నాయక్ ను హత్య చేయడానికి పథకాన్ని రచించాడు ఈ క్రమంలోనే ఈనెల 10వ తేదీన బాలనగర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ముందర నిలబడి ఉన్న బాలును సుపారి గ్యాంగ్ వాహనంతో ఢీకొని మరణాయుధాలతో దాడి చేశారని ఈ దాడిలో బాలు తప్పించుకున్నాడని బాలనగర్ పోలీసులకు ఈ విషయం ఫిర్యాదు ఇవ్వడంతో కేసు కేసు నమోదు చేశారు. మళ్లీ బాలు పై అటాక్ చేసి హత్య చేయడానికి రావడంతో బాలనగర్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి సుఫారి గ్యాంగ్ లోని ఏడుగురిని పట్టుకున్నారని డీఎస్పీ వెల్లడించారు సుఫారి గ్యాంగ్ లో మొత్తం పదిమంది ఉండగా ఏడుగురిలో ఎ 2 బ్రహ్మ శ్రీధర్ సింగ్



రమేష్ నాయక్ ఏ 4 గుడ్డపట్టి వినయ్ కుమార్, ఏ 5 ముగ్గురు సాయినాథ్ బుల్లెట్ సాయి ఏ 6 అమ్రేష్ జైస్వాల్ ఏ 7 మహమ్మద్ ఖాసిం ఏ 9 కోట చిన్న చంద్రరావు ఏ 10 రోహన్ సింగ్ జోర్డాన్ పట్టు పడ్డారని వీరంతా హైదరాబాద్లోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటూ సుపారి తీసుకుంటూ ఇలాంటి నేరాలకు పాల్పడుతూ ఉంటారని తప్పించుకున్న వారిలో ఏ 1 సభావాత్ సేవాలాల్ శ్రీను నాయక్,ఏ,3 అఫ్రోజ్, ఏ 8 ముగ్గురు తప్పించుకున్నారని వారి కోసం పోలీసులు గాలిస్తున్నారని డి.ఎస్.పి వెల్లడించారు. వీరిని అరెస్ట్ అరెస్ట్ చేసిన వారిలో జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ బాలనగర్ ఎస్సై లెనిన్ బాలనగర్ పిఎస్ కానిస్టేబుల్ బాలచంద్రుడు వెంకటేష్ లను డిఎస్పీ అభినందించారు వీరితో పాటు రాజాపూర్ ఎస్సై శివానంద గౌడ్ బాలనగర్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఖమ్మం జిల్లాలో పరవళ్ళు తొక్కుతున్న గోదావరి

**75 కోట్లతో కృష్ణా గోదావరి జలాల అనుసంధానం**

**లక్షా పాతిక వేల ఎకరాలకు గోదావరి జలాలు**

**రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా ఖమ్మం జిల్లాలోకి గోదావరి జలాలు**

**145 కిలో మీటర్లు ప్రవహించి ఖమ్మం జిల్లా చేరుకున్న గోదావరి**

**ఎన్నేస్పీ 21 ఎంబీసీ లో 13 కిలోమీటర్లు వెనక్కు పరవళ్లు తొక్కిన గోదావరి**

**వైరా రిజర్వాయర్ కు 1500 క్యూసెక్కుల గోదావరి జలాలు**

**సంబరాలు చేసుకుంటున్న ఖమ్మం జిల్లా రైతాంగం**

**మంత్రి తుమ్మల కు రేవంత్ సర్కార్ కు కృతజ్ఞతలు చెబుతున్న రైతాంగం**

**ఖమ్మం జిల్లా రైతందాని కి సాగునీటి కష్టాలు ఉండవు**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం జిల్లా రైతాంగానికి సాగు నీటి కష్టాలు ఉండవు.ఇకపై ఖమ్మం జిల్లా రైతాంగం సాగు నీటి కోసం యుద్దాలు చేయాల్సిన పని లేదు.సాగునీటి కోసం ఆందోళనలు,ఉద్యమాలు చేయాల్సిన పని లేదు.సాగు నీరు వదిలిపెట్టమని కనిపించిన అధికారి కాళ్లు పట్టుకోవాల్సిన పని అసలే లేదు.ఇక పై ఏడాది పొడవునా ఖమ్మం జిల్లాలో ఒక వైపు నుంచి కృష్ణా మరొక వైపు నుంచి గోదావరి జలాలలు ప్రవహించబోతున్నాయి.ఇప్పటి వరకు బీళ్లుగా పడి ఉన్న భూములు ఇకపై పచ్చని పంటల తో కళకళలాడబోతున్నాయి.ఖమ్మం జిల్లా కృష్ణా గోదావరి జలాలతో సశ్యశ్యామలం కాబోతోంది. ఖమ్మం జిల్లా రైతాంగం సాగునీటి కష్టాలకు శావ్వత విముక్తి లభించింది.ఇంతకాలం చెంతనే గోదావరి ప్రవహిస్తున్నా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతున్నా చుక్క నీరు కూడా వ్యవసాయానికి వినియోగించుకోలేదని దుస్థితి ఖమ్మం జిల్లా రైతాంగానిది. ఉత్తుంగ తరంగ ఘోషతో ఉవ్వెత్తున ఎగసిపడుతూ ఖమ్మం జిల్లా ను ఒరుసుకుంటూ వెళుతున్న గోదావరి ని చూస్తూ ఉండటం తప్ప చుక్క నీరు కూడా వినియోగించుకోలేక పోయారు.దశాబ్దాల తరబడి ఖమ్మం జిల్లా రైతాంగం గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారు. గోదావరి జలాలలో పసిడి పంటలు పండించాలని కలలు కంటున్నారు.ఇప్పుడు ఆ కల నిజమయింది.దశాబ్దాల స్వప్నం సాకారమయ్యింది. రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఖమ్మం జిల్లా లో గోదావరి జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి.వృధాగా పోతున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి ఖమ్మం జిల్లా రైతాంగాని కి అందించటం కోసం మంత్రి తుమ్మల చేసిన కృషి ఫలించింది. తుమ్మల సంకల్పంతో ఖమ్మం జిల్లా రైతాంగం సాగునీటి కష్టాల కు శావ్వత విముక్తి లభించింది.ఎన్నికల సమయంలో తుమ్మల స్పష్టంగా చెప్పారు.గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా రైతాంగం పాదాలు కడుతానని సీతారామ ప్రాజక్టు ద్వారా గోదావరి జలాలలను ఖమ్మం జిల్లా రైతాంగానికి అందించటం తన జీవిత లక్ష్యమని తుమ్మల చెప్పారు. ఆయన చెప్పిన విధంగా నే నేడు గోదావరి జలాలలు ఖమ్మం జిల్లాలో పరవళ్లు తొక్కుతున్నాయి. జిల్లాలోని బీడు భూములలో గోదావరి జలాలలు పరుగులు పెడుతున్నాయి. కేవలం 75 కోట్ల రూపాయల వ్యయంలో రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లా కు తరలించే విధంగా తుమ్మల రాజీవ్ లింక్ కెనాల్ కు రూపకల్పన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజీవ్ కెనాల్ గురించి వివరించి ఆయను ఒప్పంచారు. ఆతరువాత తుమ్మల సాగు నీటి రంగ నిపుణులతో చర్చించారు.అధికారులు సంప్రదించారు. తన ఆలోచనలను ఆచరణలో పెట్టారు.గత ఏడాది 13న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, జలవనరుల శాఖా మంత్రి ఉతమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజీవ్ లింక్ కెనాల్ కు శంఖుస్థాపన చేశారు. కేవలం 75 కోట్ల తో రాజీవ్ లింక్ కెనాల్ పనులను పూర్తి చేయించి. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలలు 145 కిలోమీటర్లు గ్రావిటీ ద్వారా ప్రవహింపజేసి వైరా రిజర్వాయర్ కు తరలించారు. వైరా రిజర్వాయర్ తోపాటు పెనుబల్లి మండలం లంకాసాగర్ ,తల్లాడ,జూలూరుపాడు, ఏన్కూరు,సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి,వేంసూరు మండలాలకు 1800 క్యూసెక్కుల గోదావరి జలాలలను తరలిస్తున్నారు.సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ మోటార్లు ఆన్ అవ్వడంతో రాజీవ్ కెనాల్ లో గోదారమ్మ పరవళ్లతో వైరా రిజర్వయర్ కు, అక్కడ నుంచి సాగర్ ఆయకట్టు కు గోదావరి జలాలు చేరిన వేళ రైతాంగం గోదారమ్మ కు పూజలు చేస్తూ రేవంత్ సర్కార్ ను మంత్రి తుమ్మల పై ప్రశంసలు కురిపిస్తున్నారు.ఆశ్చర్యకరంగా రాజీవ్ లింక్ కెనాల్ నుంచి ఎన్నెస్పీ కెనాల్ లో ప్రవేశించిన గోదావరి జలాలు ఎన్నెస్పీ 21 ఎంబిసీ లో 13 కిలోమీటర్లు వెనక్కి (రివర్స్) లో ప్రయాణించి వైరా రిజర్వాయర్ లో కలుస్తున్నాయి. సీతారామ పంప్ హౌస్ నుంచి 145 కిలోమీటర్లు ప్రవహించిన గోదావరి జలాలు రాజీవ్ కెనాల్ ను ఎన్నెస్పీ 21 మెయిన్ బ్రాంచ్ కెనాల్ వద్ద అనుసంధానం చేశారు. దీంతో గ్రావిటీ పై గోదావరి జలాలు అత్యంత సులువైన మార్గం లో అతి తక్కువ ఖర్చుతో ఖమ్మం జిల్లా లో లక్షా ఇరవై ఐదు వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు తుమ్మల నాగేశ్వరరావు ప్రణాళిక రచించారు. ప్రణాళిక రచించటమేకాదు పనులను ప్రారంభించి శరవేగంగా ఆ పనులు పూర్తి చేసి నేడు రైతాంగానికి గోదావరి జాలాలను అందించారు.కాలువలలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నామని తాము బతికి ఉండగా తమ పంటచేలలో గోదావరి జలాలను చూస్తమను కోలేదని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు తో పాటు రేవంత్ సర్కార్ కు రైతులు కృతజ్ఞతలు చెబుతున్నారు.ఇకపై ఏడాది పాటు సాగర్ ఆయ కట్టు తోపాటు యావత్ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు సాగునీటి వియోగానికి అందబోతున్నాయి. 365 రోజులు రైతాంగం రెండు పంటలు పండించబోతున్నారు. బీడు భూములన్నీ పచ్చని పంటలతో విరాజిల్లబోతున్నాయి. యావత్ ఖమ్మం జిల్లా సశ్యశ్యామలం కాబోతోంది. తాను రైతాంగానికి ఇచ్చిన మాట కోసం తన ప్రాంతం తన జిల్లా తన రైతాంగం తనను నమ్ముకున్న జనం కోసం ఆను రైతాంగానికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవటం కోసం తుమ్మల అవిశ్రాంతంగా కష్టపడ్డారు.రేయనకా పగలనకా కాలువలపై తిరిగి పనులు పూర్తి చేయించారు. అధికారులను పరుగులు పెట్టించారు.ముఖ్యమంత్రిని ఒప్పించి జిల్లా మంత్రులను,నాయకులను సమన్వయపరచి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణం శరవేగంగా పూర్తి చేయించారు. నేడు గోదావరి జలాలు ఖమ్మం జిల్లా బీడు భూములలో నాట్యం చేస్తున్నాయి,పరవళ్లు తొక్కుతున్నాయి.గోదావరి కృష్ణా నదుల అనుసంధానం కోసం నాలుగు దశాబ్దాలుగా భగీరథ ప్రయత్నం చేసిన తుమ్మల నాగేశ్వరరావు ఎట్టకేలకు భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు తో తన కల సాకారం చేసుకున్నారు.రాజకీయ ప్రత్యర్థులు ఇంటా బయటా ఇబ్బందులు పెట్టినా ఆరోపణలు చేసినా మౌనంగా భరించి లక్షలాది మంది రైతాంగం కు మేలు చేసేందుకు పట్టుదలతో ముందుకు సాగారు.తుమ్మల చరిత్రలో అపర భగీరథుడు గా నిలిచారు.గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు చేరి కృష్ణా బేసిన్ లో ని సాగర్ ఆయకట్టుకు చేరుకోవటంతో గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం పూర్తియింది.మంత్రి తుమ్మల సంకల్పం నెరవేరించి. ఆయన రాజకీయ లక్ష్యంనెరవేరింది.ఆయన జీవిత ఆశయం పూర్తియింది అన్నారు.

# భారత్ నేతృత్వంలో ఏఐ ఆధారిత ఆవిష్కరణలతో గ్లోబల్ క్రియేటివ్ ఎకానమీ

**సమాచార-ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ శ్రీ జాజు**
**వేవెక్స్ స్టార్టప్ యాక్సిలరేటర్ వేదికగా కళా సేతు, భాషా సేతు పోటీల్లో పాల్గొనండి: దేశంలోని ప్రముఖ ఏఐ అంకుర సంస్థలకు శ్రీ జాజు ఆహ్వానం**

హైదరాబాద్, 17 జులై(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా ప్రతి భాషలో ప్రతి ఒక్కరికీ సమగ్ర సమాచారాన్నిఅందించడానికి భాషాపరమైన అంతరాలను తగ్గించే ఏఐ-ఆధారిత పరిష్కారాలను అమలు చేసే దిశగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంటోంది. దేశవ్యాప్తంగా ఏఐ/ఎమ్ఎల్-ఆధారిత సాంకేతిక పరిష్కారాల కోసం కృషిచేస్తున్న ఇంక్యుబేటర్లు, అంకుర సంస్థలతో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు ఈరోజు హైదరాబాద్‌లోని టి-హబ్ లో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో టి-



హబ్ సీఈఓతో పాటు, టి-హబ్‌లో వివిధ కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్న అంకుర సంస్థలు, ఐఐటీ హైదరాబాద్, ఎన్ఐటీల ఎక్సలెన్స్ సెంటర్ల ప్రతినిధులు, ఇంజినీరింగ్ విద్యాసంస్థలలో క్రియాశీల ఆవిష్కరణ విభాగాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ జాజు మాట్లాడుతూ.. దేశంలోని క్రియేటివ్ ఎకానమీని ప్రోత్సహించాలనే గౌరవ ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వేవెక్స్ స్టార్టప్ యాక్సిలరేటర్ వేదికను ఏర్పాటు చేసిందన్నారు. భవిష్యత్తుకు సన్నద్ధంగా ఉండే అత్యాధునిక డిజిటల్ వ్యవస్థ నిర్మాణంలో కీలకమైన 'కళా సేతు', 'భాషా సేతు' పోటీలను ఈ వేదిక ద్వారా ప్రారంభించామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని.. దేశంలోని భాషాపరమైన, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే పరిష్కారాలను దేశీయంగాను, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగాను అభివృద్ధి చేయాలని ప్రముఖ ఏఐ అంకుర సంస్థలను శ్రీ జాజు ఆహ్వానించారు. %ష్ట్రజాం://ఖుజవఇ.ఖుజవంఎఖుఓఖుతీ.ఎ శీఎ% లోని వేవెక్స్ పోర్టల్ ద్వారా 'కళా సేతు', 'భాషా సేతు' పోటీల కోసం అంకురసంస్థలు నమోదు చేసుకుని, దరఖాస్తు చేసుకోవచ్చు. పోటీలకు సంబంధించిన సాంకేతిక, ఇతర వివరాలు వేవెక్స్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి.. ఎంపికైన బృందాలు తమ పరిష్కారాలను న్యూఢిల్లీలో జాతీయ స్థాయి జ్యూరీ ఎదుట ప్రదర్శించాల్సి ఉంటుంది. పోటీల్లో విజేతగా నిలిచిన అంకుర సంస్థ తమ పరిష్కారాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి అనువుగా ఎంఓయూ అందజేస్తారు. అలాగే .. ప్రయోగాత్మక దశలో ఏఐఆర్, డీడీ, పీఐబీల సహకారంతో పాటు వేవ్ఎక్స్ ఇన్నోవేషన్ ప్లాట్‌ఫామ్ కింద ఇంక్యుబేషన్ అవకాశాలు లభిస్తాయి.



వేవ్స్ కార్యక్రమంలో భాగంగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వేవెక్స్ పేరుతో స్టార్టప్ యాక్సిలరేటర్ విభాగాన్ని ప్రారంభించింది. ఇది మీడియా, వినోదం, భాషా సాంకేతికత రంగాల్లో ఆవిష్కరణలను పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తుంది. గత మే నెలలో ముంబయిలో నిర్వహించిన వేవ్స్ సదస్సులో భాగంగా.. ప్రభుత్వ సంస్థలు, పెట్టుబడిదారులు, పరిశ్రమ ప్రముఖులతో ప్రత్యక్షంగా సంభాషించేందుకు వీలు కల్పించడం ద్వారా 30కి పైగా సమర్థ అంకుర సంస్థలకు నిధులు పొందే అవకాశాలను వేవెక్స్ కల్పించింది. హ్యాకథాన్‌లు, ఇంక్యుబేషన్, మెంటార్‌షిప్, జాతీయ స్థాయి వేదికలతో కలిసిపనిచేయడం వంటి కార్యకలాపాల ద్వారా వేవెక్స్ విప్లవాత్మక ఆవిష్కరణలకు సహకారం అందిస్తోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967